అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 213 | 12-09-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

**రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు**

**ట్వీట్ చేసిన కెటిఆర్**

గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

వార్త 2లో



## జూబ్లీహిల్స్ పోటీలో లేను

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తాను పోటీలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు.

వార్త 2లో



## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

**జాబ్ క్యాలెండర్ ప్రకటించినా నియామకాలు నిల్**

**మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**

వార్త 2లో

### రైల్వే పెండింగ్

# ప్రాజెక్టులు పూర్తి చేయండి



- కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాటక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబాద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు- భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరా లకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు- ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకో వాలని ముఖ్యమంత్రి సూచించారు.







## సోనియాగాంధీకి దిల్లీ కోర్టులో ఊరట

**ఓటర్ నమోదుపై దాఖలైన కేసు కొట్టివేత**

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి దిల్లీ కోర్టులో ఊరట లభించింది. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గత నెల భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు- సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు.



## ఓట్ చోరీపై అణుబాంబు లాంటి ఆధారాలు

### పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్

లక్నో ,అక్షరకలం ప్రతినిధి

ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో ' హైడ్రోజన్ బాంబ్ వంటి ఆధారాలు బయటపెడతానని అన్నారు.తన నియోజకవర్గం రాయబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ- (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్సిఎ÷-లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గడ్డిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు- దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడు తున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు-కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.



## బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

**బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్**

**వివరణ ఇచ్చిన రాజ్‌భవన్ అధికారులు**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్త అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి




నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు-, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటు-న్నట్లు- వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.



వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం

నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా.. నిమిషాల వ్యవధిలోనే రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

### కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం
### భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
### పర్యాటక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
### శంషాబాద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
### రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు- భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు- ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు- కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ-ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు-, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్‌న్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్లు విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు- చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ- ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు- గద్వాల–డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ- అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

### రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు
### ట్వీట్ చేసిన కెటీఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గ్రూప్–1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు- పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ- పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్–1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## జూబ్లీహిల్స్ పోటీలో లేను

### దానం నాగేందర్ స్పష్టీకరణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తాను పోటీలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని దానం నాగేందర్ అన్నారు. అక్కడి నుంచి పోటీ- చేయనున్నట్లు- వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

### జాబ్ క్యాలెండర్ ప్రకటించినా నియామకాలు నిల్
### మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం



విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్–1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్–1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు- దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ–లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

## గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

### విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు
### కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు- గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది.

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం

### విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా.. నిమిషాల వ్యవధిలోనే రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ- పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు- కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి సిటీ–వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. యాకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఆరేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ ఇది గమనించారు. వెంటనే అప్రమత్తమై చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజీపల్లిలో 9.2 సెం.మీ, పాతూర్‌లో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్–హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్‌ను తొలగించారు.

## రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద లొంగిపోయిన మిథున్

### ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు కోసం తాత్కాలిక బెయిల్

రాజమండ్రి, అక్షరకలం ప్రతినిధి

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి రాజమండ్రి సెంట్రల్ జైల్లో సరెండర్ అయ్యారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓట–హక్కు వినియోగించుకునేందుకు విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన ఆరు రోజుల మధ్యంతర బెయిల్ గడువు పూర్తి కావడంతో సెంటర్ జైల్లో సరెండర్ అయ్యారు మిథున్ రెడ్డి.. ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం రాజమండ్రి సెంట్రల్ జైల్లోకి వెళ్లి సరెండర్ అయ్యారు.. సంచలనంగా మారిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి.. ఇప్పటికే 47 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్నారు. ఇక, ఏసీబీ ఇచ్చిన రిమాండ్ గడువు కూడా శుక్రవారంతో ముగియనున్నది. ఈ నేపథ్యంలో రేపు విజయవాడలోని ఏసీబీ కోర్టులో మిథున్‌రెడ్డిని హాజరుపర్చనున్నారు పోలీసులు.. దీని కోసం ఉదయం ఏడు గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ ఎస్కార్ట్ తో రోడ్డు మార్గం ద్వారా విజయవాడకు తీసుకెళ్లనున్నారు పోలీసులు.. కాగా, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు మద్దతు తెలిపింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. అయితే సెప్టెంబర్ 9న జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసుందుకు బెయిల్ ఇవ్వాలంటూ ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. ఏసీబీ కోర్టు ఐదు రోజులు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక

కాకినాడ,

:పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు- పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. బుధవారం ఎస్కేవీటి డిగ్రీ కళాశాల రాజమండ్రి నందు జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 చెస్ క్రీడ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పందలపాక పాఠశాలకు చెందిన జి విమలశ్రీ, పి. లీల స్వాతి పదవ తరగతి విద్యార్థినిలు త్వరలో జరిగే ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యతోపాటు- క్రీడలలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉన్నత స్థానానికి వెళ్లేలా ప్రోత్సహించడం జరుగుతుందని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కూడా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యువ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్రస్థాయి పోటీ–లకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎంపి–కై–న క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు అభివృద్ధి కమిటీ- అధ్యక్షులు కోణాల సత్తిరాజు, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర రెడ్డి, తల్లిదండ్రుల కమిటీ- చైర్మన్ పంపన వీర సత్యనారాయణ, కళాశాల సీనియర్ ఉపాధ్యాయులు నాగబాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు నాయకులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## నంద్యాలలో సిసి రోడ్డును ప్రారంభించిన మంత్రి ఫరూక్

### సకాలంలో పూర్తి చేసిన కాంట్రాక్టర్‌కు అభినందనలు

నంద్యాల

నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో రూ.1.40 కోట్ల వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డును రాష్ట్ర న్యాయ శాఖ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లాంచనంగా ప్రారంభించారు. గురువారం నంద్యాలలోని పద్మావతి నగర్ స్పోర్ట్స్ స్టేడియం వద్ద నుండి పద్మావతి నగర్ ఆర్చి వరకు నిర్మించిన సి సి రోడ్డును మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న, ఆర్డిఓ విశ్వనాధ్ లతో కలిసి రాష్ట్ర మంత్రి ఫరూక్ ప్రరాభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఇంత నాణ్యతగా సిసి రోడ్డును నిర్మించడం పిఏవి గ్రూప్ చైర్మన్ కాంట్రాక్టర్ పబ్బతి వేణు గోపాల్ అభినందనీయమన్నారు. అనంతరం పబ్బతి వేణుగోపాల్ ను మంత్రి ఫరూక్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పబ్బతి వేణుగోపాల్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో సహకరించిన షాపు యజమానులు, మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈ గురప్ప యాదవ్ ,డి ఇ లు నాగభూషణ్ రెడ్డి, పవన్, రసూల్ ఏఈ హిమబిందు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి అజయ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థి మృతి

### యాజమాన్యమే కారణమంటూ తల్లిదండ్రుల ఆందోళన

హనుమకొండ,

హనుమకొండ నయీమ్‌నగర్‌లోని తేజస్వి హైస్కూల్‌లో పదోతరగతి చదువుతున్న పోలేపల్లి జయంతి వర్ధన్ (15) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అకస్మాత్తుగా విద్యార్థి ముక్కు, చెవి నుంచి రక్తం రావడంతో గుర్తించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే, విద్యార్థి మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు- వైద్యులు తెలిపారు. తమ కుమారుడి మృతికి పాఠశాల యాజమాన్యమే కారణమని కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో పాఠశాల ముందు పలువురు ఆందోళనకు దిగారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హనుమకొండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కన్నడరాని ఆటోవాలాలకు కష్టాలు

## వారు ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని ప్రకటనలు



**బెంగలూరు**

ఇటీవల తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ అన్న నినాదాలు వినిపించాయి. బంద్‌లు జరిగాయి. తమ కిరాణా వ్యాపారాలకు వారు అడ్డు వస్తున్నారన్నకారణంగా స్థానిక వ్యాపారులు వ్యతిరేకతను చాటారు. అయితే పరిస్థితి సద్దుమణిగింది. కర్ణాటక ప్రజలకు తమ భాషతో పాటు– తమ సంస్కృతిపై ఉన్న ఎనలేని అభిమానం గురించి మనకు తెలిసిందే. దీనికి తోడు చాలా కాలం నుంచి స్థానిక ప్రజలకు ఉపాధి అనే మరో అంశం కూడా వారి మదిలో అలాగే నాటుకుపోయింది. పెద్ద ఉద్యోగం అయినా లేక చిన్న రోజువారీ పని అయినా తమ నేలపై తమ వారికే దక్కాలనే ఆలోచన చాలా మంది కన్నడిగుల్లో ఉంది. ఈ క్రమంలోనే తాజాగా బెంగళూరులో కొత్త నినాదం ఊపిరి పోసుకుంది. కన్నడ మాట్లాడని ఆటోవాలాలు అంటే వేరే ప్రాంతం నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న వారిని టార్గెట్ చేస్తూ ఆటోల వెనుక స్కిక్కర్లు వెలియటంపై దుమారం కొనసాగుతోంది. అనధికారికంగా ఆటోలు నడుపుతున్న హిందీవాలాస్ గో బ్యాక్ అంటూ అందులో ఉంది. పర్మిట్లు–, పోలీస్ వెరిఫికేషన్, డిస్ ప్లే, బ్యాడ్జి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు కూడా ఆటోలు నడుపుతున్నారంటూ అందులో ఉంది. బెంగళూరులోని కేఆర్ పురమ్, మహదేవ్‌పురా ప్రాంతాల్లో దాదాపు ఇలాంటి ఆటోల సంఖ్య 10 వేలకు పైనే ఉన్నాయని స్టిక్కర్లో ఉంది. సోషల్ మీడియాలో ఇది తెగ వైరల్ అవుతుండటంతో చాలా మంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ఇలాంటి స్టిక్కర్లు చూడటం బాధగా ఉందని, మరీ ఇంత విద్వేషం పరికిరాదంటూ నమ్మబెంగళూరు అనే అకౌంట్లో పోస్టుపై క్యాప్షన్ పెట్టబడింది. కొందరు యూజర్లు ఉపాధి కోసం వచ్చిన వ్యక్తులు స్థానిక బాషతో పాటు– కల్చర్ నేర్చుకుంటే సరిపోతుందని దీనికోసం ఇలా పోస్టర్లు వేసి మరీ రచ్చ చేయటం సరికాదని అంటున్నారు. మరో వ్యక్తి మాట్లాడుతూ అందరూ సొంత కార్లలో ప్రయాణం వల్ల ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయని, బెంగళూరులో ప్రజలు విచక్ష కోల్పోయి ప్రవర్తిస్తు న్నారన్నారు. జంతువులు కూడా మనుషుల కంటే మంచిగా కలిసి జీవిస్తున్నాయని రాసుకొచ్చారు. మరొకరు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బెంగళూరు ప్రస్తుతం వివాదాలకు అడ్డాగా మారిందటూ పోస్ట్ చేశారు. మరొకరు బెంగళూరు ప్రత్యేక దేశంగా కొందరు ఫీలవుతున్నారని.. ఇతర ప్రాంతాల ప్రజలపై ఇలా విషం కక్కటం సరికాదంటూ పోస్ట్ పెట్టారు. బెంగళూరులో ఆటో డ్రైవర్లు మీటర్లు లేకుండా నడపటం అక్రమం కాదా అంటూ మరొకరు ప్రశ్నించారు. మొత్తంగా ప్రాంతీయవాదం వివిధ రకాల్లో పొచివుంది. దీనిని గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది.

# జ్ఞాన సముపార్జన ముఖ్యం ! (ఆధ్యాత్మికం )

**తిరుమల**

మన జ్ఞానం అందరికీ ఉపయోగపడాలి. ఎందుకంటే మనం సాధించా లనుకొన్న కార్యంలో సన్నిహితులు మనకు సహాయం చేస్తారు. అప్పుడు మన సాధన సులువవుతుంది. జ్ఞానాన్ని సముపార్జించాలి. అదే మనకు మార్గదర్శనం చేస్తుంది. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి. నువ్వు ఈ కార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహచరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటి లంకకు చేరి కార్యం సాధించుకొని వచ్చి 'చూశాను సీతను' అనగలిగాడు. మనం ఏదైనా గొప్ప కార్యాన్ని తలపెట్టి పూర్తి చేయాలనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పుడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది. మనందరిలో ప్రత్యేకత ఉంది. కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధించడంలోనైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవంశానికి చెందిన భగీరథుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతి మనిషీ అద్భుతంగా జీవించాలని ఆదిశంకరాచార్యులు తరచూ అనేవారట. అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంకరులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు నాలుగు పీఠాలను నెలకొల్పగలిగారు. పాశ్చాత్య పురాణాల్లోని నాయకులు కండబలం కలవారు. మన భారతీయ ఇతిహాసాల్లో ధీరులు నైతికంగా ధార్మికంగా బలవంతులు. కండబలం కంటే గుండెబలం మనోబలం శక్తిమంతమైనవి. ఇలాంటి సాధకులే రామాయణ మహాభారత వీర గాథలకు కారకులు.

# నేపాల్ ఆందోళనలతో ఖైదీల పరార్

## పారిపోతున్న ఖైదీలపై ఆర్మీ కాల్పులు

**ఖాట్మండ్,**

నేపాల్ లో జెన్–జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరాగా తీసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్న క్రమంలో రామెచాప్ జైలు నుంచి పారిపోతున్న కొందరు ఖైదీలపై ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం జైలు గేటు– తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్‌కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించేందుకు ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయని అన్నారు. ఈ కాల్పుల్లో డజను మందికి పైగా ఖైదీలు గాయపడ్డారని వెల్లడించారు. వారికి వైద్యచికిత్స అందిస్తున్నట్లు– వివరించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. అయితే, కాఠ్‌మాండూ, పోఖరా, లలిత్‌పుర్‌లోని జైళ్ల నుంచి ఇప్పటికే వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నట్లు– స్థానిక మీడియా పేర్కొంది. మొత్తం 7,000 మంది ఖైదీలు పరారైనట్లు– తెలుస్తోంది. ఇక, జైలు నుంచి పారిపోయి వస్తున్న నేపాలీ ఖైదీలను భారత సాయుధ పోలీసుదళం సశస్త్ర సీమా బల్ పట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్ సమీపంలో 22 మంది నేపాలీ ఖైదీలను అడ్డుకున్నట్లు– ఎస్ఎస్‌బీ అధికారులు తెలిపారు.

# ట్రంప్ చెలగాటం.. భారత్‌కు ఇరకాటం

## అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు



**వాషింగ్టన్,**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్–అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు–, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

# 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

## అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ



**న్యూఢిల్లీ,**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు– కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది.కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు– రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చునేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్ట్‌లు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనేలేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి. మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు– చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్‌లో ప్రజల, సరుకుల రవాణా నిర్నిరోధంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్‌లో పరిస్థితులు మెరుగుపడాలంటే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇలా అతలాకుతలమైన ఈశాన్య భారత రాష్ట్రం శాతి సాధించాలి. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి. అక్కడి ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నది కూడా ముఖ్యం. అన్నింటికి మించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సి ఉంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా ?

**రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్ప చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది.**

తమజీవిత కాలంలొ విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాల తో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.

# పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

## అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం

### గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య

**న్యూఢిల్లీ,**

సుప్రీంకోర్టు బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే అంశాన్ని విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలను ప్రస్తావించింది. బుధవారం సుప్రీంకోర్టులో ఏప్రిల్ 12న ఇచ్చిన ఉత్తర్వులపై విచారణ జరిగింది. రాష్ట్రాలు రూపొందించి బిల్లును క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భారత రాజ్యాంగాన్ని ప్రస్తావిస్తూ.. ప్రజా ప్రాముఖ్యత లేదా ఏ విధంగానైనా ప్రజల్ని ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే హక్కును నిర్వచించింది. 'మన రాజ్యాంగం పట్ల మేమే గర్విస్తున్నాము' అని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మన పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో చూడండి, నేపాల్ పరిస్థితిని చూశామని సీజేఐ అన్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత చేస్తు హింసాత్మక ఆందోళనల్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బంగ్లాదేశ్ కూడా ఇలాంటివే జరిగాయని జస్టిస్ విక్రమ్ నాథ్ జోక్యం చేసుకున్నారు. గతేడాది బంగ్లాదేశ్‌లో హింసాత్మక అల్లర్ల కారణంగా, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఒక నెలకు పైగా బిల్లులను రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్లను సమర్థిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించిన తర్వాత సుప్రీంకోర్టు నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుల్లో 90 శాతం ఒక నెలలోపే గవర్నర్లు క్లియర్ చేస్తారని తుషార్ మెహతా కోర్టుకు వెల్లడించారు. 1970 నుంచి 2025 వరకు 20 బిల్లులు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయని కోర్టుకు తెలియజేశారు. అయితే, ఈ గణాంకాలను తాము పట్టించుకోమని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 7 బిల్లులను రిజర్వ్ చేయడంతో డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశిరచడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.

# సర్వేపల్లి స్ఫూర్తిని కొనసాగించండి

## రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలిపిన జైరామ్

**న్యూఢిల్లీ,**

దేశ 15వ ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ చైర్మన్‌గానూ ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్‌కు కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఉపరాష్ట్రపతి నిష్పక్షపాతంగా వ్యవహరించడం ముఖ్యమని పేర్కొంటూ.. మొట్టమొదటి ఉపరాష్ట్రపతి మరియు రాజ్యసభ చైర్మన్ అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ఉదహరించారు. 'ప్రభుత్వ విధానాలను నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా మరియు స్పష్టంగా విమర్శించడానికి ప్రతిపక్షాలను అనుమతించకపోతే ఆ ప్రజాస్వామ్యం నిరంకుశత్వంగా దిగజారిపోయే అవకాశం ఉంది' అని పేర్కొన్నారు. 1952 మే16న రాజ్యసభ ప్రారంభం రోజున, ప్రముఖ విద్యావేత్త, తత్వవేత్త, రచయిత, దౌత్యవేత్త ఈవిధంగా అన్నారు. 'నేను ఏ పార్టీకి చెందిన వాడిని కాదు. అంటే ఈ సభలోని ప్రతి పార్టీకి చెందినవాడిని. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అత్యున్నత విలువలను, సాంప్రదాయాలను నిలబెట్టడం, ప్రతి పార్టీ పట్ల న్యాయంగా, నిష్పాక్షికంగా వ్యవహరించడం, ఎవరిపట్లా ద్వేషం లేకుండా, అందరిపట్ల సద్భావనతో వ్యవహరించేందుకు యత్నిస్తాను. ప్రభుత్వ విధానాలను ప్రతిపక్ష పార్టీలు న్యాయంగా, స్వేచ్ఛగా మరియు స్పష్టంగా విమర్శించడానికి అనుమతించకపోతే ప్రజాస్వామ్యం నిరంకుశత్వంగా దిగజారిపోయే అవకాశం ఉంది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. ' డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ తాను బోధించిన దానిని అక్షరాలా స్ఫూర్తితో ఆచరించారని ఉద్ఘాటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ 452 ఓట్లతో తదుపరి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఇండియా కూటమి అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డి 300 ఓట్లను సాధించారు.

# నేపాల్‌లో చిక్కుకున్న భారత పర్యాటకులు

## పర్యాటకులను కూడా వదలని ఆందోళనకారులు

**ఖాట్మండ్,**

నేపాల్‌లో జెన్-జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు- ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్ పైనా వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకు న్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఉపాసన గిల్ వాలీబాల్ లీగ్ కోసం నేపాల్ వచ్చారు. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకు పోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్ప ంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారని గిల్ వాపోయారు. వారినుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె.. సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడించారు. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగలబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు- చాలామంది సహాయం కోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇక ఇప్పటికే నేపాల్ లో ఉన్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వారంతా తమ పర్యటనను అర్ధంతరంగా ముగించుకొన్నారు. ఇదిలాఉంటే.. చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షుడు, ఆర్మీ నిరసనకారులను కోరింది. ప్రస్తుతం అక్కడ ఆర్మీ కర్ఫ్యూ ప్రకటించింది. నేపాల్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో భారత్ భద్రతను కట్టుదిట్టం చేసింది.

# టిటిడి ఇవోగా సింఘాల్ బాధ్యతలు

## రంగనాయక మంటపంలో వేదాశీర్వచనం

**తిరుమల**

టిటిడి ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన అలిపిరి మార్గంలో కాలినడకన తిరుమల చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ఈవోగా ప్రమాణం చేశారు. రంగనాయకుల మండపంలో ఆయనకు వేద పండితులు ఆశీర్వచనాలిచ్చారు. అనిల్ సింఘాల్‌కు అదనపు ఈవో వెంకయ్య చౌదరి శేషవస్త్రం కప్పి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ.. రెండోసారి ఈవోగా అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రెండోసారి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు. కాలినడక మార్గంలో వస్తున్నప్పుడు భక్తులు కొన్ని సమస్యలు దృష్టికి తెచ్చారని తెలిపారు. వాటిని పరిష్కరించి మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడాలని సిఎం చంద్రబాబు నాయుడు తనకు సూచించారన్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. ఆయన సూచనల మేరకు తన సేవలను విస్తృతం చేస్తానని, సామన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. ఇదిలావుంటే బదిలీ అయిన ఈవో శ్యామలరావుకు ఆలయ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శ్యామలరావు మాట్లాడుతూ.. పూర్వ జన్మ సుకృతం ఉంటే తప్ప తితిదే ఈవోగా పనిచేసే భాగ్యం కలగదన్నారు. తనకు ఈవోగా పనిచేసే అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 14 నెలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు- చెప్పారు. రాబోయే 25 సంవత్సరాల అవసరాలకు అనుగుణంగా సంస్కరణలు, అభివృద్ధి చేపట్టినట్లు- వివరించారు. బోర్డు సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

# నేపాల్‌లో చిక్కుకున్న వారి కోసం ఆరా

## అధికారులతో సమీక్షించిన మంత్రి లోకేశ్

### అనంత పర్యటన రద్దు చేసుకుని ఇక్కడే మకాం

**అమరావతి,**

మంత్రి నారా లోకేశ్ అనంతపురం పర్యటన రద్దయ్యింది. నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఆంధ్రులను సురక్షితంగా ఏపీకి తీసుకురావడంపై దృష్టి సారించడంతో తన పర్యటనను రద్దు చేసుకున్నారు. అనంతపురంలో సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో నారా లోకేశ్ కూడా ఈ సభ కోసం అనంతపురం వెళ్లాల్సి ఉంది. కానీ నేపాల్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీవాసులను రాష్ట్రానికి తీసుకురావడంపై నారా లోకేశ్ దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని అమరావతి సచివాలయంలోని రియల్ -టైమ్ గవర్నెన్స్ సెంటర్‌కు ఆయన వెళ్లారు. అందులో ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక వార్ రూమ్‌లో సంబంధిత ఆర్టీజీఎస్ అధికారులతో కలిసి నారా లోకేశ్ సమన్వయం చేస్తున్నారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సాప్ నంబర్ ఏర్పాటు- చేసి పరిస్థితిని, నేపాల్‌లో చిక్కుకున్న వారి వివరాలను సేకరించ నున్నారు. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో వారిని తక్షణమే రాష్ట్రానికి తీసుకురానున్నారు. మంగళగిరి వాసులు నేపాల్ రాజధాని ఖాట్మండులో చిక్కుకుపోయిన ఘటనపై స్పందించారు. ప్రస్తుతం పశుపతి ఫ్రంట్ హోటల్‌లో 8 మంది మంగళగిరి వాసులు తలదాచుకుని ఉన్నారు. బాధితులు మాచర్ల హేమసుందర్ రావు, దామర్ల నాగలక్ష్మితో మంత్రి నారా లోకేష్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. బాధితులు తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేసినట్లు- తెలిపారు. ప్రస్తుతం వారి వద్ద మరో 40 మంది తెలుగువాసులు కూడా తలదాచుకున్నారని తెలిపారు. ఈ విషయమై.. ఖాట్మండు ఎయిర్ పోర్టుకు కిలోమీటర్ల దూరంలోనే మీరు తలదాచుకున్న హోటల్ ఉంది. ఆందోళన చెందవద్దు, తాము క్షేమంగా రాష్ట్రానికి తీసుకువస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మంగళగిరివాసులతో పాటు- రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కూడా టచ్‌లో ఉంటారని లోకేష్ తెలిపారు. ఈ కేసుపై ఎపి భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మిలతో కలిసి మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం.. మొత్తం 241 మంది తెలుగు వాసులు నేపాల్‌లో చిక్కుకుపోయారని అధికారులు మంత్రి లోకేష్‌కు వివరించారు. ఇందుకు సంబంధించి నేరుగా భారత విదేశాంగ శాఖ అధికారులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, సాధ్యమైనంత త్వరగా నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను రక్షించి రాష్ట్రానికి తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.

# బంగారం ధరలు మరింత పైపైకి

**న్యూఢిల్లీ**

బంగారం కొనాలనుకునే వారికి వరుసగా షాక్ తగులుతోంది. బంగారం ధర ఆల్-టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 10, 300కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 01, 100కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు- 10 గ్రాములకు రూ. 1, 10, 450కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 01, 260కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 10, 300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు- రూ. 1, 01, 100కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లలో స్వల్ప మార్పులు ఉన్నా పెద్దగా తేడాలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# దాడికి గురవుతున్న ప్రజాస్వామ్యం

## నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో ఇసి విఫలం

## బీహార్ తరహా వైఫల్యం ఇతరరాష్ట్రాల్లోనూ సాధ్యం

### సిపిఐ సమావేశాల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా

**తిరువనంతపురం**

దేశంలో ప్రజాస్వామ్యం నిరంతరం దాడికి గురవుతోందని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల సంఘం విఫలమైందని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా మండిపడ్డారు. బుధవారం కేరళలోని అలప్పుజలో జరిగిన సిపిఐ రాష్ట్ర కమిటీ- సమావేశాల్లో ప్రతినిధుల సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో ఎస్ఐఆర్‌ను విమర్శిస్తూ.. ప్రజల ఓటు హక్కును లాక్కుంటున్నారని మండిపడ్డారు. బీహార్‌లోని అర్హులైన ఓటర్లందరికీ ఓటు- హక్కును కల్పించడంలో ఇసి విఫలమైంది. ఇది ఏ రాష్ట్రంలోనైనా జరగ వచ్చన్నారు. ఎన్నికల సంఘం ఒక రాజ్యాంగ సంస్థ . తటస్థంగా వ్యవహరిస్తూ ప్రజల ఓటు- హక్కుకు హామీ ఇవ్వాలి. కానీ స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడంలో ఇసి విఫలమైందని అన్నారు. భారతదేశం తీవ్రమైన ముప్పులను ఎదుర్కొంటోందని అన్నారు. మితవాద శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. ఆర్ఎస్ఎస్ ఒక నియంతృత్వ శక్తి. బిజెపి ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగం తప్ప మరొకటి కదు. వారు భారతదేశాన్ని నియంతృత్వ రాజ్యంగా, మతపరమైన దేశంగా మార్చేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారని అన్నారు. ఒకేదేశం ఒకే ఎన్నికను తీవ్రంగా విమర్శిస్తూ.. అది ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమని అన్నారు. ఆర్ఎస్ఎస్ భారతదేశాన్ని భిన్న రూపాల, భిన్న సాంస్కృతిక, బహుభాషా దేశంగా గుర్తించడం లేదు. ఆర్ఎస్ఎస్, బిజెపిలు భారతదేశాన్ని ఏకరూప దేశంగా మార్చాలని కోరుకుంటు-న్నాయి. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాలను కూల్చివేయాలని కోరుకుంటున్నాయి. మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ముప్పులో ఉన్నాయి. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను ఓడించేందుకు అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని అన్నారు. వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని, వామపక్ష పార్టీలు ఐక్యమై కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. మితవాద, ఫాసిస్ట్ శక్తుల నుండి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటు-న్నామని, వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## అహ్మదాబాద్‌లో ఫైనల్

### టీ20 ప్రపంచకప్ 2026 తేదీలు ఖరారు..!

### ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు మ్యాచ్‌లు

భారత్, శ్రీలంక వేదికగా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఈ టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నీ జరగనున్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి చూస్తే.. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే.. ఈ పొట్టి ప్రపంచకప్ జరగనుంది! ఈ మెగా ఈవెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ ఈవెంట్‌లోని మ్యాచ్‌లు శ్రీలంకతో పాటు..




భారత్‌లో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగనున్నట్లు సమాచారం. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే.. శ్రీలంకలోని కొలంబోలో మ్యాచ్ జరుగుతుంది. టీ20 ప్రపంచకప్ 2026లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. అందులో ఇప్పటికే 15 టీమ్స్ ఖరారు అయ్యాయి. అవి భారత్, శ్రీలంక, అఫ్ఘానిస్థఆన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, యూఎస్ఏ, వెస్టిండీస్, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, నెదర్లాండ్స్,



ఇటలీ. మిగిలిన ఐదు జట్లు ఆఫ్రికన్, ఆసియా, తూర్పు ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్స్ నుంచి అర్హత సాధించనున్నాయి. 20 జట్లను మొత్తంగా నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. అందులో



భాగంగా ప్రతి గ్రూప్‌లో ఐదేసి జట్ల చొప్పున ఉంటాయి. లీగ్ స్టేజ్‌లో ప్రతీ జట్టు 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. లీగ్ దశ ముగిసే సరికి.. ప్రతి గ్రూపులో టాప్-2లో నిలిచే జట్లు సూపర్-8కు క్వాలిఫై అవుతాయి. సూపర్-8 రౌండ్‌లో టాప్-4 జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. ఆ తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఈ ప్రపంచకప్‌లో మొత్తంగా 55 మ్యాచ్‌లు జరగనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్.. ఫిబ్రవరి, మార్చి మధ్యలోనే ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే జనవరి 11 నుంచి 31 వరకు భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే, టీ20 సిరీస్‌లు జరుగుతాయి. ఐపీఎల్ విండో మార్చి 15 నుంచి 31 వరకు ఉంటుంది. దీంతో ఫిబ్రవరి మొదటి వారంలో టీ20 ప్రపంచకప్ ప్రారంభించి.. ఐపీఎల్ ప్రారంభం కాకముందే టీ20 ప్రపంచకప్‌ను ముగించే అవకాశం ఉంది.

## ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ సిక్సర్ల వర్షం!

ఆసియా కప్ 2025 ప్రారంభానికి ముందు, యువ బ్యాటర్ అభిషేక్ శర్మ నెట్ సెషన్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. గంటపాటు సాగిన ప్రాక్టీస్‌లో 25 - 30 సిక్సర్లు బాదినట్లు సమాచారం. యూఏఈతో జరిగే తొలి మ్యాచ్‌లో దూకుడుగా ఆడాలనే సంకేతాలను టీమిండియా పంపింది. సూర్యకుమార్ యాదవ్ కూడా తమ వ్యూహాన్ని స్పష్టం చేశాడు. ఈరోజు రాత్రి భారత్, యూఏఈ తలపడనున్నాయి. తుది జట్టులో ఆల్‌రౌండర్లకు ఎక్కువ అవకాశం ఉంటుందని తెలుస్తోంది.ఆసియా కప్ 2025 ఆరంభ మ్యాచ్‌కు ముందే టీమిండియా యువ బ్యాటర్ అభిషేక్ శర్మ తన దూకుడు ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆప్షనల్ నెట్ సెషన్‌లో అభిషేక్ ఒక్క గంటపాటు సాగిన బ్యాటింగ్‌లో 25 నుంచి 30 సిక్సర్లు బాదాడు. బౌండరీ బయటకు టార్గెట్‌గా పెట్టుకుని నెట్ ప్రాక్టీస్‌ను పూర్తిగా రేంజ్ హిట్టింగ్ ఎగ్జిబిషన్‌లా



మార్చేశాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో సీనియర్లలో కొందరు విశ్రాంతి తీసుకున్నా, యాభై సిక్సర్లతో స్పాట్‌లైట్ మొత్తాన్ని తన వైపు తిప్పుకున్నాడు అభిషేక్. యూఏఈపై తొలి మ్యాచ్‌కు ముందు టీమిండియా లక్ష్యమేంటో అభిషేక్ నెట్ సెషన్‌తో చెప్పేసింది. స్కిప్పర్ సూర్యకుమార్ యాదవ్ కూడా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తన దూకుడు యత్నాలపై స్పష్టతనిచ్చాడు. అందుకోసమే అభిషేక్ శర్మ ప్రాక్టీస్ సెషన్‌లో జస్ప్రిత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు. "అగ్రెషన్ లేకుండా ఈ ఆట ఆడటం అసంభవం. మేము మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు ఎప్పుడూ అగ్రెషన్‌తోనే ఉంటాం. నేను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నాను.. ఫ్రంట్‌ఫుట్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాం" అని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ రోజు రాత్రి దుబాయ్ వేదికగా భారత్ - యూఏఈ మధ్య మ్యాచ్ జరగనుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందే టీమిండియా తన వ్యూహం చెప్పేసింది. కేవలం హిట్టింగే టార్గెట్‌గా భారత్ బరిలోకి దిగే



అవకాశం ఉంది. అందుకోసమే ప్లేయింగ్ 11లో కూడా ఆల్‌రౌండర్లకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించనున్నారు. ఎనిమిదో స్థానం వరకూ బ్యాటింగ్ ఆడించాలి అని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చూస్తున్నాడు. అభిషేక్ శర్మతో పాటు ఓపెనింగ్ దిగేది ఎవరు అనేదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారనుంది. సంజూ శాంసన్‌కు అవకాశం ఇస్తారా? లేక శుభమన్ గిల్‌ను పంపిస్తారా? అనే దానిపై క్లారిటీ లేదు. ఎనిమిదో స్థానం వరకూ ఆడాలంటే జితేశ్ శర్మని జట్టులో తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు. మొత్తానికి భారత్ ప్లేయింగ్ 11లో ఎవరు ఉంటారనే దాని కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## ఆసియా కప్ లో ఆఫ్ఘానిస్థాన్ బోణీ

ఆసియా కప్ లో ఆఫ్ఘానిస్థాన్ శుభారంభం చేసింది. మంగళవారం టోర్నీ ఓపెనర్ గా హాంకాంగ్ తో జరిగిన మ్యాచ్ లో 94 పరుగులతో విజయం సాధించింది. అబుదాభిలోని షేక్ జయేద్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 188 పరుగులు చేసింది. ఓపెనర్ సాదిఖుల్లా అటల్ స్టన్నింగ్ అజేయ ఫిఫ్టీ (52 బంతుల్లో 73 నాటౌట్, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఆయుష్ శుక్లా, కించిత్ షాకు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం భారీ ఛేజింగ్ లో బరిలోకి దిగిన హాంకాంగ్.. ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 94 పరుగులు మాత్రమే చేసి, 94 పరుగులతో పరాజయం పాలైంది. బాబర్ హయాత్ (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఫజల్ హక్ ఫరూఖీ, గుల్బదిన్ నయిబ్ రెండేసి వికెట్లతో హాంకాంగ్ పతనాన్ని శాసించారు. దీంతో గ్రూప్-బిలో తొలి విజయాన్ని ఆఫ్గాన్ దక్కించుకున్నట్లయ్యింది. టోర్నీలో తర్వాతి మ్యాచ్ బుధవారం ఆతిథ్య యూఏఈ, ఇండియా మధ్య జరుగుతుంది. టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్ కు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే విధ్వంసక రహ్మానుల్లా గుర్బాజ్ (8), ఇబ్రహీం




జద్రాన్ (1) వికెట్లను కోల్పోయింది. ఈ దశలో వెటరన్ మహ్మద్ నబీ (33) తో కలిసి అటల్ ఇన్నింగ్స్ ను నిర్మించాడు. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ, వేగంగా




పరుగులు జత చేశారు. మూడో వికెట్ కు 51 పరుగులు జతయ్యాక నబీ ఔటయ్యాడు. నయిబ్ (5) విఫలమైనా, అజ్మతుల్లా ఒమర్జాయ్ (21 బంతుల్లో 53, 2 ఫోర్లు, 5 సిక్సర్లు) తో కలిసి అటల్ ఆఫ్గాన్ కు భారీ స్కోరు అందించాడు. స్లాగ్ ఓవర్లలో వీరిద్దరూ సిక్సర్లతో రెచ్చిపోవడంతో ఆఫ్గాన్ అనుకున్నదానికంటే భారీ స్కోరు సాధించింది. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన హాంకాంగ్ చేతులెత్తేసింది. పేరుకు హాంకాంగ్ టీమ్ అయినప్పటికీ, మెజారిటీ ఇండియా, పాక్ సంతతి ప్లేయర్లే ఈ జట్టు తరపున ఆడుతున్నారు. అయితే ఆఫ్గాన్ కట్టుదిట్టమైన బౌలింగ్ కు వీరివద్ద సమాధానం లేకుండా పోయింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోతూ, మ్యాచ్ ను ఎప్పుడో ఆఫ్గాన్ కు అప్పగించింది. బాబర్ కాస్త పోరాటం చేయడంతో వంద పరుగుల మార్కు దగ్గరగా వెళ్లింది. ఈ ఫలితంతో ఆఫ్గాన్ కు ఈ టోర్నీలో తొలి విజయాన్ని సాధించింది. బౌలింగ్ లో ఒక వికెట్ తీసి, అర్ధ సెంచరీ చేసిన ఒమర్జాయ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.



# పంటకు పెట్టుబడేది

## జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు.. రావాల్సినది రూ.624 కోట్లు

## ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి రూ.26.94 కోట్లు మాత్రమే..

యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

### పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం..

పంట పెట్టుబడి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో ఎకరానికి 5 వేల రూపాయలు రైతులందరి ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్‌కు కూడా రైతు బంధు ఇచ్చే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. అయితే.. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దాన్ని అమలు చేయడంలేదు. పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నది. ఈ నెల 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 10నుంచి రైతు బంధు ఇస్తామని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రారంభించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులకు రూ.624,14,84,629 పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1,14,542 మంది రైతులకు రూ.26,94,65,516 మాత్రమే జమ చేసింది. ఒక గుంట జాగా నుంచి ప్రారంభం చేసి ఇప్పటి వరకు ఎకరం భూమి ఉన్న వారికి జమ చేసినట్లు తెలుస్తున్నది.

### గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు..

కేసీఆర్ ప్రభుత్వం గత యాసంగి సీజన్‌లో తొలి రోజే రూ.43కోట్లు రైతుల ఖాతాల్లో రైతు బంధు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే పడ్డాయి. అప్పుడు మొత్తం 1.41 లక్షల మందికి 86,531 ఎకరాలకు సంబంధించి రైతు బంధు ఇచ్చింది. ఇప్పుడు ఈ పది రోజుల్లో 1.14 లక్షల మందికి 52,500 ఎకరాలకు మాత్రమే పడ్డాయి. దాంతో గత యాసంగిలో బీఆర్ఎస్ ప్రభుత్వం జమ చేసిన రైతు బంధు కంటే ఈ సారి చాలా ఆలస్యంగా రైతుల ఖాతాల్లో జమ అవుతుండటంతో తమకు ఎప్పుడు వస్తాయోనని పెద్ద రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు జమయాసంగి సీజన్‌కు సంబంధించి రైతు బంధు డబ్బును ప్రభుత్వం ఈ నెల 10నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. జిల్లాలో 5,42,106 మంది రైతులకు పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,14,542 మంది ఖాతాల్లో రూ.26,94,65,516 జమ అయ్యాయి. మిగిలిన రైతులకు కూడా వేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. గతంలో వేసిన విధంగానే ఈ సారి కూడా ఎకరానికి ఐదు వేల రూపాయల చొప్పున జమ అవుతున్నాయి.

### రైతు బంధు కోసం ఎదురుచూస్తున్న

నేను ఐదెకరాల్లో పొలం పెట్టా. విత్తనాల కోసం కావాల్సిన డబ్బులు బయట తీసుకొచ్చినప్పటికీ ఇంకా నాటు వేసిన కూలోల్లకు ఇవ్వలేదు. దాంతోపాటు ఎరువులకు కూడా డబ్బులు కావాలి. రైతు బంధు వస్తదంటే దాని కోసమే ఎదురు చూస్తున్న. ఎప్పుడు సెల్లుకు మెసేజీ వస్తదేమోనని చూస్తున్న. డబ్బులు పడగానే ఎరువులు తీసుకొని రావాలి.

# గిరి వికాసం

గిరిజనులను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. చెంచులు, ఎస్టీల బీడు భూములను సాగుకు యోగ్యంగా మార్చేందుకు వాటిలో ఉచితంగానే బోర్లు తవ్వించి మోటరుతోపాటు పైపులు, విద్యుత్తు సరఫరాను కల్పించాలనే ఉద్దేశంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఐదు ఎకరాలకుపైగా భూములున్న గిరిజనులను మాత్రమే ఈ పథకానికి అర్హులుగా ఎంపిక చేసింది. అయితే ఈ పథకంలో భాగంగా జిల్లాకు ప్రభుత్వం రూ.2.88 కోట్లు విడుదల చేయగా.. ఇప్పటివరకు రూ.2.51 కోట్లను అధికారులు గిరిజన భూముల అభివృద్ధి కోసం ఖర్చు చేశారు. జిల్లావ్యాప్తంగా 228 బ్లాక్‌లను గుర్తించి 1,474 ఎకరాలను గిరి వికాసం పథకం అమలుకోసం ప్రతిపాదనలు పంపగా.. 180 బ్లాక్‌ల్లోని 1,200 ఎకరాలకు మాత్రమే సర్వే ప్రక్రియ పూర్తైంది. ఇప్పటివరకు 107 బ్లాక్‌ల్లోని 747 ఎకరాలకు సంబంధించి 326 మంది గిరిజన రైతుల భూముల్లో బోర్లు వేయించి.. మోటర్లు బిగించి, విద్యుత్తు సరఫరా కల్పించి అధికారులు సాగుకు యోగ్యంగా మార్చారు. కాగా జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌ల్లోని గిరిజనుల భూములను సాగులోకి తెచ్చేందుకు వారు చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు 1,20,652 మంది ఉన్నారు. ఈ పథకంలో రూపాయి ఖర్చు లేకుండానే బీడు భూములు సాగులోకి వస్తుండడంతో గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన తెగలకు చెందిన ఎస్టీ, చెంచులను ఆర్థికం గా బలోపేతం చేయడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు చర్యలు చేపట్టారు. ఇప్ప టికే గిరిజనుల సంక్షేమానికి ఎన్నో రకాల ప్రభు త్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. వారి భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు గత ప్ర భుత్వం గిరిజనుల బీడు భూముల్లో బోర్లు త వ్వించి బోరు మోటరుతోపాటు విద్యుత్తు లైన్ వే సి వాటిని సాగుకు యోగ్యంగా మార్చాలనే ఉద్దే శంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొ చ్చింది. బోరు తవ్వించడంతోపాటు బోరు మోట రు, పైపులు, విద్యుత్తు లైన్ తదితరాలన్నీ గిరిజన రైతులకు ఉచితంగానే కల్పిస్తున్నారు. అయితే ఐదెకరాలకు పైగా భూములున్న గిరిజనులను మాత్రమే సీఎం గిరి వికాసం పథకానికి అర్హులు గా ఎంపిక చేశారు. ఇప్పటికే జిల్లాలోని ఎంపీడీ వోలు సంబంధిత మండలాల్లో ఐదెకరాలకు పైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సం బంధించి 228 బ్లాక్‌లకు చెందిన 1.474 ఎకరా లను గిరివికాస్ పథకానికి జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికా రులు సర్వే నిర్వహించిన అనంతరం 326 మం ది రైతులను ఎంపిక చేశారు. ఐదెకరాలకుపైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సంబంధించి గిరిజన రైతుల భూముల్లో బోర్లు తవ్వించి మిగ తా వసతులను కల్పిస్తున్నారు. అలాగే జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌లోని గిరిజనుల భూములకు నీరందించి సాగులోకి తీసుకొచ్చేందుకు చర్యలు ముమ్మరం చేశారు.

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి.. వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు.రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

### ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో

వెదజల్లటం ు చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

# అంటుకట్టు సాంకేతికతతో.. కూరగాయల అధిక దిగుబడి

హైదరాబాద్:

అంటుకట్టు సాంకేతికతతో కూరగాయల అధిక దిగుబడి సాధించవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. అధిక దిగుబడినిచ్చే వంగడాన్ని సహజమైన వెంటిలేటెడ్ పాలీహౌస్ (ఎన్‌వీపీహెచ్) సాగుతో అంటుకట్టడం వల్ల ఉత్పాదకత పెరుగడంతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని నిరూపితమైంది. ఫ్రాంటియర్స్ ఇన్ అగ్రోనమీలో ఈ పరిశోధన కథనాన్ని ప్రచురించారు. పాలీహౌస్ వాతావరణ పరిస్థితులలో పెరిగిన అంటుకట్టిన టమోటా మొక్కలపై (సోలనమ్ టోర్వమ్ రూట్‌స్టాక్‌పై సియోన్) దృష్టి సారించారు. బహిరంగ క్షేత్రాల్లో అంటుకట్టని మొక్కలతో వాటిని పోల్చారు. దీంతో ఎన్‌వీపీహెచ్ పద్ధతితో అంటుకట్టిన టమోటాలు 63.8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చింది. అలాగే 3 నుంచి 5 వరకు అదనపు పంటలు ఇచ్చింది.కాగా, వంకాయ, మిరపకాయ, దోసకాయ, పుచ్చకాయలు వంటి ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలపై కూడా ఈ సాంకేతికతో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలతో కలిసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు.

అధిక దిగుబడులతో రైతుల జీవితాలు మారడంతోపాటు పోషకాహారం, జీవనోపాధి, ఆహార స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు. కూరగాయల అంటుకట్టు పద్ధతి చిన్న రైతులకు గేమ్ ఛేంజర్ అని ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (రీసెర్చ్, ఇన్నోవేషన్) డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్ తెలిపారు. ఈ విధానం ద్వారా దిగుబడితోపాటు లాభాలను పెంచడమే కాకుండా, వ్యవస్థ స్థితిస్థాపకతకు ఉపయోగపడుతుందని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు. వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలలోనూ కూరగాయల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అంటుకట్టు పద్ధతి ఎలా సహాయపడుతుందో తమ అధ్యయనం స్పష్టం చేసిందని ఇక్రిశాట్ రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్టమ్స్, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రమేష్ సింగ్ తెలిపారు. ప్రారంభంలో టమోటాలపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి చేసిన అంటుకట్టు పద్ధతిని వంకాయ, మిరప, దోసకాయ, పొట్లకాయ, పుచ్చకాయలతో సహా విస్తృత శ్రేణి కూరగాయల పంటలకు అన్వయించవచ్చని ఈ వినూత్న పరిశోధనకు కారణమైన ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రోహన్ ఖోపడే వివరించారు. మరోవైపు విభిన్న వ్యవసాయ వ్యవస్థలలో ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని ఈ సాంకేతికత అన్వయిస్తుందని ఇక్రిశాట్ వ్యవసాయ రంగంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గజనన్ సావర్గాంకర్ తెలిపారు. ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ రైతులకు గణనీయమైన ప్రయోజనాలు అందించిందని, కూరగాయల ఉత్పాదకత 30 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగిందని వివరించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక








# కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శి

'లోక చాప్టర్ 1: చంద్ర' తెలుగులో కొత్త లోకగా విడుదలై మంచి ఆదరణ తెచ్చుకుంది. ఇప్పటికే 200 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రంతో థియేటర్లలో కళ్యాణి ప్రియదర్శన్ సందడి చేస్తున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ రూ.కోట్లు- వసూలు చేస్తోంది. దీనిపై కళ్యాణి ప్రియదర్శన్ ఆనందం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాలో నటించడం గర్వంగా ఉందన్నారు. మలయాళంలో 'లోక చాప్టర్ 1: చంద్ర' భారీ విజయం సాధించిన దగ్గర నుంచి అందరూ నన్ను ఫీమేల్ సూపర్ హీరో అని పిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేసింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విజయం సాధించడానికి నాతో పాటు- మా టీమ్‌లోని వారంతా కష్టపడ్డారు. ఈ సక్సెస్ క్రెడిట్ వాళ్లకు కూడా వెళ్తుంది. నేను ఈ చిత్రానికి సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని మాత్రమే ఆలోచించాను. చిత్రీకరణ చేసే సమయంలోనే ఇది కచ్చితంగా విజయం సాధిస్తుందని అర్థమైంది. ఈ సినిమా మొత్తాన్ని నేను భుజాలపై వేసుకొని మోసానంటూ ప్రేక్షకులు నన్ను అభినందిస్తున్నారు. కానీ, మా టీమ్‌లో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ దీనికోసం కష్టపడ్డారు.



# వివాదంలో నయనతార డాక్యుమెంటరీ


లేడి సూపర్‌స్టార్ నయనతార మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఆమె నటించిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్ ' ఇప్పటికే పలు వివాదాలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తమ అనుమతి లేకుండా 'నానుమ్ రౌడీ దాన్' సినిమా క్లిప్‌లను ఉపయోగించారని ఆ సినిమా నిర్మాత ధనుష్ అప్పట్లో నయనతారపై రూ. 10 కోట్ల పరువు నష్టం దావా వేశాడు. అయితే ఈ వివాదం ముగియకముందే తాజాగా మరో కేసులో ఇరుక్కుంది నయన్. ఈ డాక్యుమెంటరీలో తమ అనుమతి లేకుండా 'చంద్రముఖి' సినిమాలోని క్లిప్‌లను ఉపయోగించారంటూ 'ఏపీ ఇంటర్నేషనల్' అనే సంస్థ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చంద్రముఖి' సినిమా హక్కులు తమ వద్ద ఉన్నాయని, తమ అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో ఆ సినిమా క్లిప్‌లను వాడారని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై నయనతార, నెట్‌ఫ్లిక్స్‌కు రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ వివాదంపై సమాధానం ఇవ్వాలని నయనతార, నెట్‌ఫ్లిక్స్‌లకు నోటీసులు జారీ చేసింది. దీనిపై అక్టోబర్ 6 లోపు స్పష్టత ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కాగా ఈ రెండు వివాదాలతో నయనతార డాక్యుమెంటరీ ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.



# కిష్కిందపురి నచ్చకుంటే చిత్రసీమ వదిలేస్తా

## హీరో బెల్లంకొండ శ్రీనివాస్ గట్టి నమ్మకం

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా వస్తున్న చిత్రం కిష్కింధపురి. కౌశిక్ పెగల్లపాటి దర్శకుడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ జానర్ లో వస్తున్న ఈ సినిమా -ట్రైలర్ కు మంచి స్పందన లభించింది. భైరవం తర్వాత వస్తున్న ఈ సినిమాపై బెల్లం కొండ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఈ నెల 12న ఈ సినిమా వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది. కాగా ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బెల్లం కొండా మాట్లాడుతూ ' సినిమా అంటే రెండున్నర గంటలు ఆడియెన్స్ ని ఎంటర్టైన్ చేయడం. థియేటర్ లో కూర్చున్నపుడు ప్రేక్షకుడు బోర్ ఫిల్ అయి మొబైల్ చూడకుంటే ఆ సినిమా హిట్. నేను కాన్ఫిడెంట్ గా చెప్తున్న కిష్కిందపురి సినిమా స్టార్ట్ అయిన పది నిమిషాల తర్వాత ఆడియెన్స్ ఫోన్ చూడరు. ఒకవేళ అలా ఎవరైనా చూస్తే నేను అసలు ఇంకా సినిమాలు చేయను ఇండస్ట్రీ వదిలి వెళ్తాను. ఈ సినిమా అంత బాగుంటు-ంది. ఇది నేను ఛాలెంజ్ చేసి చెప్తున్నా. ఈ సినిమా కథపై నమ్మకంతో చెప్తున్న. కథ పరంగా, సౌండింగ్ పరంగా ఈ సినిమా చాలా బాగుంటుంది. ఆ నమ్మకంతో చెప్తున్న కిష్కింధపురి మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకుంటుంది' అని అన్నారు. బెల్లం కొండా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.






# మిరాయ్‌లో ట్రైన్ సీక్వెన్స్ ఓ పెద్ద అనుభూతి

తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన చిత్రం 'మిరాయ్' రితికానాయక్ కథానాయిక. మంచు మనోజ్ ముఖ్యభూమిక పోషించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబందం ప్రచారాన్ని ముమ్మరం చేసింది. తాజాగా ఇందులోని ట్రైన్ సీక్వెన్స్‌ను వివరిస్తూ ఓ బీటీఎస్ వీడియో విడుదల చేసింది. ఈ సీక్వెన్స్ సినిమాలో పెద్ద ఛాలెంజ్ అని.. కథను మలుపుతిప్పే సన్నివేశం అని టీమ్ పేర్కొంది. తేజ రిస్క్ చేసి ఇందులో నటించారని చిత్రబృందం తెలిపింది. ఇదిలావుంటే తన చిన్నప్పుడు మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించినా.. మరోసారి ఆయనతో సినిమా చేయాలనుందని నటుడు తేజ సజ్జా తెలిపారు. అవకాశం వస్తే చిరుతో మల్టీస్టారర్ మూవీ చేస్తానన్నారు. తేజ హీరోగా కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రం 'మిరాయ్' చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి

నటుడు వరుణ్ తేజ్,లావణ్య త్రిపాఠి దంపతులు తల్లిదండ్రులు అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. తాము తల్లిదండ్రులం కానున్నట్లు- వరుణ్ తేజ్ మేలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌తో శుభవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది.



# భూభారతి దరఖాస్తులను వేగవంతం చేయాలి...

## – మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...





**కొల్చారం సెప్టెంబర్ 11(అక్షర కలం):-**

భూభారతి దరఖాస్తులను వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. గురువారం కొల్చారం తాసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి భూ భారతి రెవెన్యూ దరఖాస్తులను వేగవంతం చేసి తక్షణమే పరిష్కరించాలని . అన్నారు.

గ్రామసభల ద్వారా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను త్వరతిగతిన పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కలెక్టర్ వెంట కొల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, ఆర్ ఐ ప్రభాకర్, మండల రెవెన్యూ అధికారుల సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరి ఆలయంలో టెండర్లు

**వలిగొండ సెప్టెంబర్ 11 అక్షరకలం:**

మండల పరిధిలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఒక సంవత్సర కాలానికి వాల్ పోస్టర్లు ప్రింటింగ్,తడకల పందిర్లు, ఆర్చీలు వేయుటకు,టికెట్ పుస్తకాలు,స్టేషనరీ ప్రింటింగ్, ఫ్లెక్సీ బ్యానర్లు,సున్నం రంగులు వేయుటకు,రోజు వారి పలు, పెరుగు,కూరగాయలు సరఫరా,విద్యుత్ పరికరాలు, డెకరేషన్,మైకుసెట్ వివిధ వస్తువుల సరఫరాకు ఈ నెల 16 న మంగళవారం ఆలయ ఆవరణలో సీల్ టెండర్ వేయుటకు ఆలయ అధికారులు నిర్ణయించారు. ఆసక్తి కలవారు సమయానుకూలంగా పాల్గొనాలని ఆలయ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్ల బదిలీ

## పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ నియామకం

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా ప్రభాకర్‌రెడ్డి, విజయనగరం కలెక్టర్‌గా రామసుందర్‌రెడ్డి నియమితులయ్యారు. తూర్పుగోదావరి- కీర్తి చేకూరి, గుంటూరు- తమీమ్ అన్సారియా, పల్నాడు - కృతిక శుక్లా, బాపట్ల - వినోద్‌కుమార్, ప్రకాశం - రాజాబాబు, నెల్లూరు -హిమాంశు శుక్లా, అన్నమయ్య జిల్లా- నిషాంత్‌కుమార్, కర్నూలు- సిరి, సత్యసాయి జిల్లా- శ్యామ్ ప్రసాద్, అనంతపురం జిల్లా కలెక్టర్‌గా ఆనంద్ నియమితుల య్యారు. ఈసారి 12 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సోమవారం అంటే.. ఆగస్టు 8వ తేదీన రాష్ట్రంలోని 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మూడ్రోజుల వ్యవధిలోనే మరోమారు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడం గమనార్హం. అయితే ఈసారి ఈ బదిలీ పక్రియలో పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది.

# యూరియా పంపిణీపై వైకాపా అసత్య ప్రచారం

## మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు

## వైకాపాకు కాలం చెల్లిందన్న మంత్రులు

**అమరావతి,**

యూరియా పంపిణీపై వైకాపా నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కావాలనే అసత్యాలు ప్రచారం చేస్తూ రైతుల్లో గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా పంపిణీలో అవినీతి జరిగిందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. రూ.250 కోట్ల అవినీతి జరిగిందని అసత్యాలు చెబుతున్నారు. రూ.300 బస్తాను.. రూ.500కు విక్రయిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా బస్తాపై అదనంగా ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. గుడిపల్లెలో యూరియా పంపిణీలో సమస్య ఉందని రాశారు. గుడిపల్లెకు వెళ్దాం.. రైతులనే అడుగుదాం. ప్రస్తుతం ఎక్కడా యూరియా పంపిణీలో సమస్య లేదని అచ్చెన్నాయుడు వివరించారు. ఇదిలావుంటే 'సూపర్ 6.. సూపర్ హిట్' సభకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు పలికారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనంతపురం సభతో వైకాపా దుకాణం మూతపడినట్లే అని చెప్పారు. ప్రజల స్పందన చూసి జగన్‌కు అసహనం పెరిగిపోయిందని విమర్శించారు. ప్రజలు బుద్ధి చెప్పినా తన సైకోయిజం మారలేదని జగన్ నిరూపించారు. ఆయన మళ్లీ అధికారంలోకి రావడం కల్లే. యూరియా కొరతపై రైతు పోరు అంటూ వైకాపా హడావిడి చేసింది. ఆ పార్టీ ఐదేళ్ల పాలనలో ఒక్క పనీ చేయలేదు.. ఎవరైనా చేసినా ఓర్వలేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీ చేయాలన్నదే జగన్ లక్ష్యం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్నదే చంద్రబాబు ధ్యేయం. ఇద్దరి నాయకుల మధ్య తేడా ప్రజలకు బాగా తెలుసని గొట్టిపాటి రవికుమార్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా డకౌట్ ఖాయమని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. రాష్ట్రంలో వైకాపాకు భవిష్యత్ లేదని జగన్‌కు అర్థమైందన్నారు. బుధవారం జగన్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన అసహనం బయటపడిందని చెప్పారు.

# సూర్యాపేట జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ పి చంద్ర శేఖర్ నేతృత్వంలో హుజూర్ నగర్ మండలంలోని లైసెన్స్ లేని క్లినిక్‌లు, ఆసుపత్రులు మరియు డయాగ్నస్టిక్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ....







**సూర్యాపేట సెప్టెంబర్ 11 (అక్షర కలం ):**

శ్రీ వట్టికూటి రాంబాబు నిర్వహిస్తున్న క్లినిక్‌కు ఎటువంటి వైద్య లేదా విద్యా అర్హతలు లేవు మరియు అల్లోపతి వైద్య లేదా విద్యా అర్హతలు లేవు, మరియు ఎవరుఅల్లోపతి వైద్య మరియు విద్యా అర్హతలు కలిగి ఉండి జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నమోదు చేసుకున్న తర్వాత క్లినిక్‌లు, ఆసుపత్రులు మరియు డయాగ్నస్టిక్ కేంద్రాలు అల్లోపతి ప్రాక్టీస్‌కు అర్హత పొందుతాయని సూచించబడింది.గౌరవనీయ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని అల్లోపతి వైద్య చికిత్స కేంద్రాలు, క్లినిక్‌లు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ మరియు స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.తనిఖీ బృందంలో కోదాడ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జయ మనోరి, పోడ్రా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జి. చంద్ర శేఖర్ ఉన్నారు. %ణవీనూ%, సూర్యాపేట, డాక్టర్ నజియా తబస్సుమ్, %ూా ౹ాజూచీణు%, డాక్టర్ %+% వేణు గోపాల్, %ూానజ% లింగగిరి వైద్యాధికారి, శ్రీ %ఎ% సంజీవ రెడ్డి, %ణఎ%. డెమో మరియు వైద్య ఆరోగ్య కార్యాలయ సిబ్బంది. పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలను నివారించవచ్చు





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,సెప్టెంబర్ 11 (అక్షర కలం )**

గురువారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో టైఫాయిడ్ జ్వరాలపై సమీక్ష నిర్వహించారు. తాగునీరు, మల బ్యాక్టీరియా ద్వారా టైఫాయిడ్ రావడానికి అవకాశం ఉందని, జిల్లాలో డెంగ్యూ జ్వరాలు తగ్గి టైఫాయిడ్ జ్వరాలు పెరుగుతున్నందున ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. పరిశుభ్రత లోపించడం కారణంగానే టైఫాయిడ్ వస్తున్న విషయాన్ని వైద్యాధికారులతో పాటు, సంబంధిత శాఖ అధికారులు గుర్తించాలన్నారు. ఇందుకుగాను పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని తాగే విధంగా చూడాలని, ఆహార పదార్థాలను శుభ్రంగా కడిగిన తర్వాతే వండడం, పూర్తిగా వండిన తర్వాత తినాలని, హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు భోజనానికి ముందు, తర్వాత ,టాయిలెట్ వెళ్లిన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా గోర్లు తీసుకోనెలా అవగాహన కల్పించాలని చెప్పారు. అన్ని హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో, అలాగే ప్రజలు సైతం కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎప్పటికప్పుడు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం, తాగునీటి వనరుల లో బ్లీచింగ్ పౌడర్ కలపడం వంటివి చేపట్టాలన్నారు. గ్రామాలలో ఎంపీఓలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వైద్యాధికారులకు ఎంపీఓ నంబర్లు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రత లోపించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. డాక్టర్లు వారి పరిధిలో టైఫాయిడ్ జ్వరాలు నమోదు కాకుండా ఒక్క టైఫాయిడ్ కేసు కూడా లేకుండా చూడాలని ఆదేశించారు. జ్వరాలు వచ్చినప్పుడే ముందే గుర్తించి పరీక్షలకు పంపించాలని, వైడల్ టెస్టులు తప్పనిసరిగా చేయాలని, మున్సిపల్ పట్టణ ప్రాంతాలు, జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి టైఫాయిడ్ రాకుండా చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు. జిల్లాలో టైఫాయిడ్ కేసులు నమోదుకు కాకుండా చూసే బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,డిసిహెచ్ఎస్ మాతృనాయక్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రాజకుమార్, సాంఘిక సంక్షేమ అధికారి శైలజ, డాక్టర్ వందన, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# మండలాలలో, గ్రామాలలో పంచాయతీరాజ్, ఇ జి ఎస్, ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడి కేంద్రాలలో టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట,సెప్టెంబర్, 11 (అక్షర కలం):**


గురువారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా మంజూరైన నూతన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు త్వరగా పూర్తి చేయాలని పనులు ప్రారంభం కాని వాటికి సెప్టెంబర్ చివరికి స్థలాలు సేకరించి పనులు మొదలు పెట్టాలని అలాగే అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్ కూడ పూర్తిచేయాలని, ఉపాధి హామీ పథకం పనులు, అజోల్ల యూనిట్లు, ఇండివిజువల్ యూనిట్లు, క్యాటిల్ షెడ్లు, గోట్ షెడ్లు, వర్మీ కంపోస్ట్ యూనిట్లు, సోక్ పిట్ యూనిట్ల నిర్మాణాలపై సమీక్ష చేసి అన్ని పనులు సకాలంలో పూర్తిచేయాలని స్వచ్ఛభారత్ మిషన్, గ్రామీణ పథకం పనులు, పంచాయతీరాజ్ చేపట్టపడుతున్న డ్రైవ్ అండ్ సోకు ఫీట్లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, సేగ్రిగేషన్ షెడ్ల పనులు పురోగతిపై సమీక్షించి త్వరగా నిధులు విడుదల చేయుటకు ఆదేశించారు.వనమోత్సవంలో 35 లక్షల మొక్కలు నాటుటకు లక్ష్యంగా పెట్టుకున్నామని, దానిని త్వరగా పూర్తి చేయాలని అందుకు ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తికానివి ఇంకా ఉంటే వెంటనే పూర్తి చేయాలని పనులు మొదలు పెట్టిన వాటికి విడతలవారీగా 5 లక్షల రూపాయలు జమ చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు కావలసిన ఇసుకను సంబంధిత తహసిల్దార్ ద్వారా సేకరించుకోవాలని అలాగే త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు, ఓటర్ జాబితా మొదలైన వాటిపై సమీక్షించి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. చాలా గ్రామాలలో జ్వరాలు వస్తున్నందున గ్రామపంచాయతీ అధికారులు సంబంధిత ఎంపీడీవోలతో మాట్లాడి జ్వరాలు దేని వల్ల వస్తున్నాయి, దోమల వల్ల వస్తున్నాయా లేక ఇంకా ఏదైనా కారణం వలన వస్తున్నాయో స్పష్టత చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి వి.వి. అప్పారావు, డి పి ఓ యాదగిరి, హౌసింగ్ పి డి సిద్ధార్థ, ఇంచార్జ్ స్త్రీ, శిశు సంక్షేమ అధికారి దయానంద రాణి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ లు మాధవి, వెంకటయ్య, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, పంచాయతీరాజ్ ఏఈలు, డి ఇ లు , హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# 14న 'విత్తనం నుండి మహావృక్షంగా వనజీవి జీవితం' పుస్తకావిష్కరణ

## ముఖ్య అతిథిగా హాజరు కానున్న జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఖమ్మం: వర్ధమాన రచయిత నరేష్ జిల్లా రచించిన 'విత్తనం నుండి మహావృక్షంగా వనజీవి జీవితం' పుస్తకావిష్కరణ, పరిచయ సభ ఈ నెల 14న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఖమ్మంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో జరుగుతుందని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వనజీవి రామయ్య జీవిత చరిను నరేష్ జిల్లా పుస్తకంగా మలిచినట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి, కాళోజీ అవార్డు గ్రహీత డాక్టర్ సీతారాం పరిచయం చేయనున్నట్లు తెలిపారు. ప్రముఖ రచయిత, విమర్శకులు సైదులు ఐనాల, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద, ప్రముఖ సామాజిక వేత్త కడవెంటి వేణుగోపాల్, ప్రముఖ రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ, ప్రముఖ కవి నయీమ్ పాషా, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కరెస్పాండెంట్ ఎం.డి జాఫర్ మతీన్, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ పాల్గొనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహితీవేత్తలు, సాహిత్యాభిలాషులు, సాహిత్య పోషకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# వీర తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

## సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలి

## మిర్యాలగూడలో జరిగిన వారోత్సవాల్లో తమ్మినేని

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 11 (అక్షర కలం):**

నాది వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని బిజెపి మతం రంగు పూసి చరిత్రను వక్రీకరిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా సిపిఎం అగ్రనేతులను పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలితారు.. అంబేద్కర్ జగ్జీవన్ రావ్ విగ్రహాలకు, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు భూస్వాములు, పెత్తందారులు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సబ్బండ వర్గాలు కులమతాలకు అతీతంగా పోరాటం సాగించాలని చెప్పారు. ఎంతోమంది ముస్లిం నాయకులు నాయకత్వం వహించి ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. నాడు పీడత ప్రజల కోసమే సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాట ఫలితంగా నేడు ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారని చెప్పారు. దేశ స్వతంత్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో బిజెపి పార్టీ లేదని, కానీ ఆ పోరాటాన్ని ముస్లిం హిందువుల మధ్య జరిగినట్లు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఆనాటి పోరాట చరిత్రను ప్రజలకు వివరించి చైతన్యపరిచేందుకు సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఎర్రజెండనే భవిష్యత్తు ప్రత్యామ్యామని తెలిపారు. దేశ సంపద ప్రజలందరికీ చెందాలని ప్రజలందరూ సమానంగా హక్కులు పొందాలని ఎర్రజెండా పోరాడుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ ఎర్రజెండా వైపు చూస్తున్నాయని, భవిష్యత్తు ఎర్రజెండాకే ఉంటుందన్నారు. ప్రపంచ శాంతి కోసం ఎర్రజెండా పని చేస్తుందని అసమానతలు లేని సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని చెప్పారు. ఐదు సంవత్సరాలు పాటు సాగిన పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చారని 4500 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నాటి సాయితో పోరాటం స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. నాది అమరవీరుల వారసులుగా భవిష్యత్తు ఉద్యమాలు చేయాలన్నారు. ఈ నెల 17న నల్గొండలో వారోత్సవాల సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా నల్గొండ నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. గ్రామ సీనియర్ నాయకులు వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం నల్గొండ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, తుమ్మల వీరారెడ్డి,



రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, బండ శ్రీశైలం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, వినోద్ నాయక్,సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు పిల్లుట్ల సైదులు నాయకులు కృష్ణయ్య, లతీఫ్, చంటి, గోపి, గోవర్ధన, అరుణ, పులమ్మ,బాలాజీ, ముస్తఫ పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీల వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దు







## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,సెప్టెంబర్ 11 (అక్షర కలం ):**

గురువారం ఆమె నల్గొండ మండలం, రాములబండ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హై రిస్క్ ఏఎన్ సి కేసులు, కుక్క కాటుకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్, ఈడీడీ క్యాలెండర్ ,ఆసుపత్రిలో మందుల అందుబాటు, మలేరియా,డెంగ్యూ పరీక్షల నిర్వహణ తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి




డాక్టర్ జమీర్ తో మాట్లాడుతూ హై రిస్క్ గర్భిణీ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం వారికి వైద్య సేవలు అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రికి వస్తున్న జ్వరం కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి లో అందుబాటులో ఉన్న మందులు , ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణ లో పరిశుభ్రతను పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అప్పాజిపేటలో ఉన్న చందుపట్ల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ విద్యార్థులకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

# విధుల యందు బాధ్యతారహిత్యంతో వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు... కలెక్టర్..

- అనధికారికంగా కొల్చారం వైద్య సిబ్బంది విధులకు గైర్హాజరవుతున్నట్లు ఆకస్మిక సందర్శనలో గుర్తించిన కలెక్టర్....
- బాధ్యతారాహిత్యానికి కొల్చారం ఆరోగ్య కేంద్ర సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్న కలెక్టర్....
- కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక సందర్శనలో వైద్య సిబ్బందిపై వేటు....
- సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ...
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...

**కొల్చారం, ఆగస్టు11( అక్షర కలం):-**

కొల్చారం పీహెచ్సీలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచాలని, స్క్రాప్ ను వెంటనే తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను





ఆదేశించారు.విధులలో నిర్లక్ష్యం వహిస్తూ హాజరు పట్టికలో సంతకం చేసి విధులకు గైరాజర్ అయిన ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం చర్య తీసుకున్నారు.జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శన సమయంలో, మెదక్ జిల్లా కొల్చారం పిహెచ్‌సికి చెందిన కింది ఉద్యోగులు ఎటువంటి సమాచారం లేకుండా, ముందస్తు అనుమతి లేకుండా హాజరు పట్టికలో కింద సంతకం చేసిన వ్యక్తి నుండి ఎటువంటి సెలవు మంజూరు లేకుండా అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్నట్లు గమనించినట్లు కలెక్టర్ తెలిపారు., విధులకు హాజరైనట్టు అటెండెన్స్ రిజిస్టర్లో ఉన్నప్పటికీ అనధికారికంగా వారు విధుల్లో అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక విచారణ నిర్వహించిన తర్వాత, ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి) డాక్టర్ శ్రీరామ్‌ను ఆయన ఆదేశించారు.

# మిత్రుడి కుటుంబానికి తోటి జర్నలిస్ట్ ల ఆపన్న హస్తం

### గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్ట్ బాస్కర్ కుటుంబానికి 1.40 లక్షల ఆర్థిక సహాయం చేసిన టివి 5 బృందం



మిర్యాలగూడ సెప్టెంబర్ 11 అక్షర కలం తమతో కలిసి మెలిసి పనిచేసిన వ్యక్తి విధి వక్రీకరించి,గుండెపోటుతో అకస్మాత్తుగా చనిపోవడం తో పెద్దదిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో వున్న ఆ కుటుంబానికి తామున్నామంటూ భరోసా కల్పించారు టివి 5 ఉమ్మడి నల్లగొండ జిల్లా రిపోర్టర్ల బృందం. ఇటీవల టీవీ5 మిర్యాలగూడ రిపోర్టర్ గా పనిచేస్తున్న దండ భాస్కర్ గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించాడు. అతనికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. రిపోర్టర్ గా సంఘంలో మంచి పేరు తప్ప ఆర్థికంగా కూడబెట్టక పోవడంతో, అతని ఆకస్మిక మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. పరిస్థితి తెలుసుకున్న టీవీ5 ఉమ్మడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా టీవీ5 రిపోర్టర్లు వారి శక్తి కొలది 1.40 లక్షల రూపాయలు పోగేసారు ఈదుల గూడా లోని భాస్కర్ ఇంటికి చేరుకొని ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి 1.40 లక్షల నగదును అందజేశారు ఈ



కార్యక్రమంలో భాస్కర్ కుటుంబ సభ్యులు, ఉమ్మడి జిల్లా రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి ఆ అవకాశం ఇవ్వలేదు....

**అక్షర కలం/ ప్రతినిధి :**

అత్తమామల ఇంట్లో కోడలు ఆడపిల్లకు జన్మనిస్తే, ఆమె వేధింపులకు, కొట్టడానికి గురవుతుంది. ఇలాంటి కేసులు చాలా జరిగాయి. ఇది అమానవీయం, బాధాకరం.బిడ్డకు జన్మనిచ్చేది తల్లి. లింగాన్ని ఎంచుకునే అవకాశం ఆమెకు లేదు. ప్రకృతి ఆ అవకాశం ఇవ్వలేదు. ఈ సాధారణ విషయాన్ని ప్రజలు ఎందుకు గ్రహించరు, ఎందుకు ఇలా ప్రవర్తిస్తారు? ఇదే ఇతివృత్తం. ఈ అంశంపై ఆకట్టుకునే విధంగా, అర్థవంతంగా, ఆసక్తికరంగా తెలుగులో రాయగలరు.దయచేసి తెలుగులో రాయండి.లింగ వివక్ష: ఒక అమానవీయ పోరాటంసమాజంలో, ముఖ్యంగా కొన్ని కుటుంబాల్లో లింగ వివక్ష అనేది ఒక చీకటి కోణంలా వెలుతురును కప్పివేస్తుంది. ఒక ఆడపిల్ల పుట్టిందంటే, ఆ ఇంటి కోడలు అనుమానపు చూపులకు, చేదు మాటలకు, చివరికి దాడులకు కూడా గురికావడం చాలా బాధాకరం. ఈ అమానవీయ ప్రవర్తనకు అసలు కారణం ఏమిటి?

## ప్రకృతికి వ్యతిరేకంగా పోరాటం ఎందుకు?

ఒక బిడ్డ లింగాన్ని నిర్ణయించేది పురుషుని క్రోమోజోమ్‌లు ( ఎక్స్ మరియు వై. తల్లి నుండి ఎప్పుడూ క్రోమోజోమ్ మాత్రమే వస్తుంది, కానీ తండ్రి నుండి ఎక్స్ లేదా వై క్రోమోజోమ్ వస్తుంది. పురుషుని ఎక్స్ క్రోమోజోమ్ తల్లి ఎక్స్ క్రోమోజోమ్‌తో కలిస్తే ఆడపిల్ల ( ఎక్స్ ఎక్స్ ) పుడుతుంది. పురుషుని వై క్రోమోజోమ్ తల్లి ఎక్స్ క్రోమోజోమ్‌తో కలిస్తే మగపిల్లవాడు ( ఎక్స్ వై) పుడతాడు.ఈ ప్రక్రియ అంతా జీవశాస్త్రానికి సంబంధించినది, ఇందులో తల్లికి ఎలాంటి పాత్ర ఉండదు. ఈ సాధారణ శాస్త్రీయ విషయాన్ని ప్రజలు ఎందుకు అర్థం చేసుకోరు? బిడ్డ లింగానికి తల్లిని నిందించడం అంటే, ప్రకృతి నియమాలకు వ్యతిరేకంగా పోరాడటమే. ఇది ఒక అజ్ఞానం, ఒక అమానవీయ చర్య.

## ఆడపిల్లలపై వివక్ష ఎందుకు?

ఆర్థిక భారం: ఆడపిల్ల పెళ్లికి కట్నం ఇవ్వాలనే సంప్రదాయం చాలా కుటుంబాలకు ఆర్థిక భారంగా మారింది. అందుకే వారు ఆడపిల్లలను ఇష్టపడరు.
వారసత్వం: కొన్ని సంస్కృతులలో, వంశాన్ని కొనసాగించడానికి మగపిల్లవాడు తప్పనిసరిగా ఉండాలని నమ్ముతారు.సాంఘిక ఒత్తిడి: "మగపిల్లాడు లేకపోతే వంశం నిలబడదు" అనే ఆలోచన సమాజంలో లోతుగా పాతుకుపోయింది.

## సమస్యకు పరిష్కారం ఏంటి?

అవగాహన కల్పన: బిడ్డ లింగం ఎలా నిర్ణయించబడుతుందో ప్రజలకు వివరించాలి. పాఠశాల విద్యలో ఈ విషయాన్ని చేర్చాలి.చట్టపరమైన చర్యలు: ఆడపిల్లలపై వివక్ష చూపించే వారిపై, ముఖ్యంగా గృహహింసకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఆడపిల్లలకు సమాన గౌరవం: ఆడపిల్లలు కూడా అన్ని రంగాలలో రాణిస్తారని, సమాజానికి ఎంత ముఖ్యమో తెలియజేయాలి. వారికి కూడా సమాన అవకాశాలు ఇవ్వాలి.ఆడపిల్లలు శాపం కాదు, వరం. వారికి గౌరవం, ప్రేమను పంచాలి. వారు కూడా ఈ సమాజంలో సమాన భాగమేనని గుర్తించాలి. ఈ ఆలోచన మారినప్పుడే లింగ వివక్ష అనే చీకటి తొలగి, కొత్త వెలుగు వస్తుంది.

**కంఠం శెట్టి లక్ష్మణరావు**
**విశాఖపట్నం**

## అటవీ శాఖఅమరులకు ఘన నివాళి





అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ పదకొండు న అటవీ అమరవీరుల దినోత్సవం ను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా అటవీ ప్రాంతాలను కాపాడే క్రమంలో తమ ప్రాణాలను అర్పించిన అమరులైన అటవీశాఖ అధికారులు, సిబ్బందికి ఘన నివాళు లర్పించడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాంపు కార్యాలయం భద్రాచలం లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అమరుల చిత్రపటాల వద్ద పూలమాలలు సమర్పించి, వారికి హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడుతూ, వన్యప్రాణులను రక్షిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించడానికి పోరాడిన వీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని, వారి ధైర్యసాహసాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని, ప్రభుత్వం అటవీ సిబ్బంది సంక్షేమం, భద్రత కోసం మరిన్ని చర్యలు తీసుకోవడానికి కట్టు బడి ఉందని తెలిపారు. అమరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలబడటం తమ సామాజిక బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు గ్రీన్ భద్రాద్రి సేవలు ఆదర్శంగా తీసుకోవాలి... విక్రాంత్ కుమార్,ఐ.పి.ఎస్



అక్షర కలం/ భద్రాచలం:

స్థానిక సరస్వతి శిశుమందిర్ నందు, గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ కుమార్ సింగ్ ఐ.పి.ఎస్. మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు వారికి ముఖ్యమైన రోజులలో అంటే పుట్టినరోజు, పెళ్లి రోజు తదితర కార్యక్రమాలకు ఒక మొక్క నాటటం, బహుమతిగా ఇవ్వటం అలవాటుగా చేసుకోవాలని, గ్రీన్ భద్రాద్రి సంస్థ నిరంతరాయంగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించటం ప్రశంశనీయమని, ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేసారు.ఈ సందర్భంగా విచ్చేసిన భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివ నాయక్ మాట్లాడుతూ, గ్రీన్ భద్రాద్రి వారు నిస్వార్ధంగా చేస్తున్న కార్యక్రమాలకు మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, వారితో మమేకమై భవిష్యత్తులో మరిన్ని మొక్కలు నాటే కార్యక్రమాలలో భాగస్వాములము అవుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత మాట్లాడుతూ భద్రాచలాన్ని ఉద్యానవనంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలియజేసారు.కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ, గ్రీన్ భద్రాద్రి గౌరవ సలహాదారు పాకాల దుర్గాప్రసాద్, పాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జునరావు, జీయర్ మఠం అధ్యక్షులు గట్టు వెంకటాచారి, ఇ.రంగారెడ్డి, రామరాజు, డా జి. శివరామకృష్ణ ప్రసాద్, రమేష్, సౌమ్య, శిశుమందిర్ పర్యవేక్షకురాలు గీత, ప్రియాంక, భాస్కర్, సురేష్, సరస్వతి శిశుమందిర్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన, ఖమ్మం పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలించెందుకు ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను మరియు అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని అన్నారు. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ సిబ్బందిని అధనంగా నియమించాలని అన్నారు. ముఖ్యంగా నిత్యం ప్రజల మధ్య వుండి బాధ్యతలు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు ప్రజలతో వివాదాలకు పోకుండా మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని అన్నారు. అదేవిదంగాఎంఫోర్సమెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు. బాడీవార్మ్ కెమెరాలు ఉపయెగించాలని సూచించారు. సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ మరియు నిర్వహణను పరిశీలించారు. ఇది కాకుండా, ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై చర్చించారు.




# కుక్కల పట్ల ప్రజలందరికీ అవగాహన

### ఈనెల 13న కుక్కల దత్తత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు

### స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్....



నల్లగొండ సెప్టెంబర్ 11 (అక్షరకలం ):



ఈ విషయంపై గురువారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కుక్కలు ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్న సంఘటనలు పెరిగిపోతున్నాయని, అయితే దీనికి ఒక శాస్త్రీయ పరిష్కారం లో భాగంగా నల్గొండ జిల్లా యంత్రాంగం వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ తో పాటు, స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా ,కుక్కల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించడం, కుక్కలు కరవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,ఒకవేళ కుక్క కరిస్తే వాక్సినేషన్ తీసుకోవడం, రేబిస్ వ్యాధి సోకాకుండా చూసుకోవడం , వంటి జాగ్రత్తలను ఒకవైపు తెలియజేస్తూనే కుక్కల పట్ల దయ,కరుణ చూపే విధంగా ఎవరైనా కుక్కల ప్రేమికులు ఉన్నట్లయితే వారికి వీధి కుక్కలను దత్తత ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈనెల 13 న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ సమీపంలో ఉన్న రామగిరి మున్సిపల్ పార్కులో కుక్కల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని ఆయన వెల్లడించారు. కుక్కల దాడుల నివారణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇదే తరహాలో మిర్యాలగూడలో సైతం 50 లక్షల రూపాయలతో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ఇటీవలే మిర్యాలగూడ శాసనసభ్యులు, ఎమ్మెల్సీ శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. స్టెరిలైజేషన్తోపాటు జిల్లాలోని అన్ని మండలాలలో వ్యాక్సినేషన్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి మండల కేంద్రంలో కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ పై పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని ,అలాగే మున్సిపల్ లో కార్యాలయంలో సైతం భారీ ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. గత రెండు వారాల క్రితం దేవరకొండ డివిజన్లో చేపట్టిన అవగాహన కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నల్గొండ మున్సిపాలిటీలో 13వ తేదీ ఉదయం 7 గంటలకు రామ్ నగర్ మున్సిపల్ పార్కులో నిర్వహించే కుక్కల దత్తత కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కుక్కలను దత్తత తీసుకోవాలని కోరారు. కుక్కలు కావాల్సినవారు మున్సిపల్ కమిషనర్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. తాము చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇలా ప్రతి ఒక్కరు వీధి కుక్కలను దత్తత తీసుకోవడం వల్ల కుక్కల దాడి నుండి తప్పించుకోవచ్చని, ఇతర ప్రాంతాలకు ఇతర దేశాలకు చెందిన కుక్కలను పెంచుకోవడం ఇక్కడి వాతావరణ పరిస్థితులకు అలవాటు పడడం కష్టం కాబట్టి ఇండియన్ కుక్కలని దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. 13వ తేదీ సుమారు 50 కుక్కలు దత్తత ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుండగా, ఇంకా ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే 100 కుక్కల వరకు దత్తత ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ మాదిరిగానే నల్గొండలో పెంపుడు కుక్కల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 40 వేల కుక్కలు నల్గొండ జిల్లాలో ఉన్నట్లు తెలిసిందని, మరోసారి సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో ఎన్ని కుక్కలు ఉన్నాయో తెలియజేస్తామని ఆయన వెల్లడించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, త హాజరయ్యారు.

## ప్రతి ఒక్కరికి ఉచిత న్యాయ సహాయం అందించడానికి

# న్యాయ సేవాధికార సంస్థ ముందు

### సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఫర్హీన్ కౌసర్

సూర్యాపేట సెప్టెంబర్ 11 (అక్షర కలం ):






పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక సూర్యాపేట కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం లో మహిళా శిషు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తో సమన్వయం గా అవగాహన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జరిగింది ముఖ్య అతిథిగా సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఫర్హీన్ కౌసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,గృహహింస కేసుల గురించి మహిళలకు అవగాహన కల్పించి భార్యకు భర్త నుండి కల్పించే భరణం గురుంచి వివరించారు. జిల్లాలో మహిళ లేనిదే జీవం లేదని ఎంతో ఓర్పు సహనం కలిగి ఉంటారని అలాంటి మహిళలు ఎంతో వేధింపులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి మాట్లాడుతూ సృష్టిలో మహిళల పాత్ర చాలా కీలకం అని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు మహిళల రక్షణకు మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చారని 18 సంవత్సరాల లోపు అమ్మాయిలు జోలికి పోతే పోక్సో చట్టం ద్వారా కఠిన శిక్షలు విదిస్తుంది అని పెళ్ళైన తర్వాత అత్త ఇంటి నుండి భర్త నుండి వేధింపులు ఉంటే గృహహింస చట్టాలను తెచ్చారని అదేవిదంగా మహిళలు పనిచేసే చోట ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా పనిచేసుకోవాలని పని ప్రదేశాలలో ఎలాంటి లైంగిక వేధింపులు జరగకుండా ఉండాలని పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల చట్టం తీసుకొచ్చారని ఇలా అనేక రకాలుగా మహిళల రక్షణ కోసం చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకొని ఉపయోగించుకోవడం కోసమే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఇలా మీరు కూడా సమాజంలో అందరికి చేరువ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొంపల్లి లింగయ్య,మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రాజు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బి వెంకటరత్నం, బి ప్రవీణ్ కుమార్,పెండం వాణి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి,వినోద్, డి ఎల్ ఎస్ ఏ మెంబర్స్ మధు, వెంకటేశ్వరరావు, సందీప్, మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్సియల్ లిటరసి తేజస్విని భవ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగం కావడం కోసమే కాంగ్రెస్లో చేరికలు ..గుత్తా అమిత్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ నాయకులు

చిట్యాల: అక్షర కలం (ప్రతినిధి)

నల్గొండ చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుత్త అమిత్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి అందులో భాగస్వాములు అయ్యేందుకు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పొలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, ఉయ్యాల లింగయ్య, జనపాల శ్రీను, కొరపాటి లింగయ్య, పాకాల దినేష్, బోయ స్వామి, రూపాని చంద్రయ్య, బోయ రాములు, బోయ లక్ష్మయ్య, మద్రి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు..



# స్కాలర్షిప్లు ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు - ఎబివిపి



**నల్లగొండ, సెప్టెంబర్ 11 (అక్షర కలం )**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నల్గొండ నగర శాఖ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని ఎబివిపి ఛలో కలెక్టరేట్ పేరిట విదార్థులతో భారీ నిరసన చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావిస్తున్న గత 3 సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8400 కోట్ల విడుదల చేయక విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని సకాలంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటం వలన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు కళాశాలలను మూసుకునే దుస్థితి దాపురించిందని, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వం విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు సర్టిఫికెట్స్ జారీ చేయటం లేదని ఫలితంగా విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించటంలేదని , స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వ బిక్ష కాదని విద్యార్థుల హక్కు అని వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 8400 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా విద్యార్థుల పక్షాన భారీ స్థాయి ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎబివిపి స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్ మౌనేశ్వర్ చారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ మహాత్మా గాంధీ యూనివర్శిటీ అధ్యక్షులు హనుమాన్ చారి, శంకర్, విజయ్, సాయి, శివ, పరమేశ్వర్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు వురిమళ్ల సునందకు కీర్తి పురస్కారం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, ఉత్తమ ఉపాధ్యాయురాలు వురిమళ్ల సునందకు 2024 సంవత్సరానికి గాను తెలుగు యూనివర్శిటీ కీర్తి పురస్కారాన్ని ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేస్తున్న వారికి ఈ పురస్కారాన్ని అందచేస్తారు. వురిమళ్ల సునంద ఉపాధ్యాయురాలిగా పని చేస్తూనే సాహిత్యంలో రాణిస్తున్నారు. కవయిత్రిగా, రచయిత్రిగా, బాలసాహితీవేత్తగా విశేష కృషిగావిస్తున్నారు. తను పని చేసే ప్రతి పాఠశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ సాహిత్యంలో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. ప్రతి ఏటా తన సోదరి వురిమళ్ల పద్మజ పేరుతో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందచేస్తున్నారు. వురిమళ్ల ఫౌండేషన్ను 2019లో స్థాపించి లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక నగదు పురస్కారాన్ని అందచేస్తున్నారు. ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై ఇటీవలనే భద్రాద్రి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఇటు ఉపాధ్యాయ రంగంలోనూ, అటు సాహిత్య రంగంలోనూ విశేష కృషి గావిస్తున్న వురిమళ్ల సునందకు తెలుగు పురస్కారం లభించింది. ఈ మేరకు తెలుగు యూనివర్శిటీ ప్రకటించింది. ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే ఉత్సవంలో పురస్కారాన్ని సునంద అందుకోనున్నారు. జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, కవులు, రచయితలు సునందకు శభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంకు సన్మానం

## - శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు

**అక్షర కలం/ భద్రాచలం:**

స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య భద్రాచలం హరిత హెూటల్ నందు నిర్వహించిన దళిత అవగాహన సదస్సుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరిగారి ప్రీతంకి గౌరవ భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్





తెల్లం వెంకట్రావు మరియు భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానం తెలపడం జరిగింది.ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దళిత అవగాహన సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**సూర్యాపేట, సెప్టెంబర్ 11 (అక్షర కలం )**



గురువారం చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో నిర్మిస్తున్న రాజీవ్ లిఫ్ట్ ఇరిగేషన్, వెల్లటూరు వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వెల్లటూరు ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ మంగళవారం హైదరాబాద్ లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబందించిన ఇరిగేషన్ ప్రాజెక్టు ల పురోగతిపై రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి వేగవంతంగా పనులు పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారని తెలిపారు.వెల్లటూరు గ్రామంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కు సంబంధించి అక్కడక్కడ భూసేకరణకు సంబంధించి టైటిల్,సరిహద్దులు, ఆటవి శాఖ వివాదాలు ఉన్నాయని వాటిని క్షేత్ర స్థాయి లో పరిశీలించటం జరిగిందని అన్నారు. సమస్య ఉన్నా రైతులతో విడివిడిగా మాట్లాడి, ఆ భూములకి సంబందించిన ఆధారాలు జతపర్చి ఆర్డీఓ కి దరఖాస్తు సమర్పించాలని వాటిని 15 రోజులలో పరిశీలించి చట్ట ప్రకారం రైతులకు న్యాయం చేస్తామని అన్నారు. ఇప్పటికే ముత్యాల బ్రాంచ్ కెనాల్ కు సంబంధించి భూసేకరణ పూర్తయిందని గ్రామాల వారీగా అవార్డులు జారీ చేసి ఎలాంటి వివాదం లేని రైతులకు 30 కోట్ల రూపాయలు నష్టపరిహారం కింద రైతులకు చెల్లించడం జరిగిందని అన్నారు. వర్షాలు తగ్గినందున ఎక్కువ మిషనరీని ఏర్పాటు చేసుకొని, కావాల్సినన్ని పైపులు సమకుర్చుకొని, ఎక్కువ సిబ్బందిని నియమించి పైప్ లైన్లు త్వరగా వేయాలని అదేవిధంగా పంప్ హౌస్ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు..

### జిల్లాలో యూరియా సరిపోను ఉంది

జిల్లాలో యూరియా సరిపోను ఉందని, రైతులకు ఎంత అవసరం ఉంటే అంతే తీసుకోవాలని, ముందస్తుగా తీసుకొని నిల్వ చేసుకోవద్దని బుధవారం ఒక వ్యాగన్,ఈరోజు ఒక వ్యాగన్ యూరియా వచ్చిందని వాటిని వ్యవసాయ అధికారుల ద్వారా అన్ని పి ఏ సి ఎస్, ఆగ్రో సెంటర్ లకు సరఫరా చేసి రైతులకు పంపిణి చేసేలా చర్యలు తీసుకోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,తహసిల్దార్ సురేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈలు అశోక్, సత్యనారాయణ, డి ఈ స్వామి, ఏ ఈ శ్రీనివాస్, ఎఫ్ ఆర్ ఓ ఆదిత్య,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాద్యతగా కాపాడుకోవాలి...

## అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి

## అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**







అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ%-% వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హెూదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి%-%వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు.అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు.అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు

## -తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మహోత్తర ఘట్టం

## -సాయుధ పోరాట వారోత్సవాలను ప్రారంభించిన బాగం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : చరిత్రను వక్రీకరిస్తే తెలంగాణ జాతి క్షమించదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ పోరాటాన్ని మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, తెలంగాణ పోరాటంలో బిజెపికి ఎటువంటి పాత్ర లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ సందర్భంగా గురువారం పాత బస్టాండ్ సమీపంలోని సాయుధ పోరాటయోధుడు, సిపిఐ అగ్ర నాయకులు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు - వేసి వార్షికోత్సవాలను హేమంతరావు ప్రారంభించారు. పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి -ఆవిష్కరించారు. యర్రాబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత -నిజాం స్వాతంత్ర రాజుగా ప్రకటించుకున్న తర్వాత రావి నారాయణరెడ్డి, ముగ్దుం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. నిజాం రక్కసి పాలనకు వ్యతిరేకంగా సాగిన మహోత్తర పోరాటంలో సామాన్యులు సాయుధులై పోరాడారని హేమంతరావు తెలిపారు. నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అమరులయ్యారన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన ఈ పోరాటంలో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారని సాయుధ పోరుకు పిలుపు నిచ్చిన వారిలో మగ్ధుం -మోహినుద్దీన్ కూడా ఉన్నారని హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే భారతదేశపు నడిబొడ్డున తెలంగాణ మరో కాశ్మీర్ -రగులుతూనే ఉండేదన్నారు. తెలంగాణకు సంబంధించి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలన్న విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే - వైఖరితో ఉండటం దురదృష్టకరమన్నారు. నాటి సాయుధ పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు వారోత్సవాలను -నిర్వహిస్తున్నట్లు హేమంతరావు తెలిపారు. దేశంలో నెలకొన్న ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలను తెలంగాణ పోరాట స్ఫూర్తితో కొనసాగిస్తామన్నారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ సెంటర్ నుంచి పాత బస్టాండ్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి - శివరామకృష్ణ. తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి -సభ్యులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, బోడా వీరన్న, ఎస్ కె సైదా, మోహన్రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





సూర్యాపేట సెప్టెంబర్ 11 (అక్షర కలం )

గురువారం కోదాడ మండలం నల్లబండగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి లో జరుగుతున్న మ్యాథ్స్ సబ్జెక్టు నోట్ బుక్ లను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని సూచించారు. మీరు భవిష్యత్ లో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకొని చదువు కుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకి తెలియజేసి ప్రోత్సాహించారు. ఆర్డీఓ సూర్యనారా యణ, ప్రధాన ఉపాధ్యాయురాలు వసంత, ఉపాధ్యాయురాలు శైలజ, ఆర్ ఐ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**







సూర్యాపేట, సెప్టెంబర్ 11 (అక్షర కలం ):

గురువారం చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి లో జరుగుతున్న సైన్స్ క్లాసు సందర్శించి విద్యార్థుల యొక్క నోట్ బుక్స్ ను పరిశీలించి నిజ జీవితంలో ఉపయోగపడే వాటి బేసిక్ కెమికల్ ఫార్ములాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో జీవితంలో ఎలా స్థిరపడితే బాగుంటుందో పదో తరగతిలోనే నిర్ణయించుకొని దానికి తగ్గట్టుగా ఇంటర్, డిగ్రీ కోర్సులను ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరికి వేరువేరు లైఫ్ స్టైల్స్ ఉంటాయని దానికి తగట్టుగా ఆప్షన్స్ ఎంచుకోవాలని సూచించారు. పదో తరగతి లో బాగా కష్టపడి చదివితే భవిష్యత్తు బాగుంటుంది కాబట్టి వార్షిక పరీక్షలకి ప్రణాళికలు తయారు చేసుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నారాయణరావు, ఆర్ ఐ లు వాసుదేవరావు, ఆత్రేయ, అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట హాజరయ్యారు.

## మాధక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చుటయే లక్ష్యంగా

# జిల్లా పోలీసుల కృషి

**గంజాయి అక్రమ రవాణ, విక్రయించిన కఠిన చర్యలు .**

**- జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్**





నల్గొండ సెప్టెంబర్ 11 (అక్షర కలం )

మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవాణా పైన జిల్లా పోలీసుల ఉక్కుపాదం మోపడం తో పాటు అక్రమ గంజాయి నివారణ పైన నిరంతర నిఘా పెడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో 18 కేసులలో 207.056 కేజీల గంజాయి 118 గంజాయి చెట్లు 173 మత్తు టాబ్లెట్స్ సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్మానుషంగా జనావసానికి దూరంగా ఉన్నటువంటి నార్కట్ పల్లి మండలం గుమ్మల బావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు నేడు జిల్లా యస్.పి, డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యస్.పి గారూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు అక్రమ గంజాయి సరఫరా చేయు వారి పైన ప్రత్యేక నిఘా పెడుతూ పట్టుబడి చేయడం జరిగింది . జిల్లా పరిధిలో అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా మరియు వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నమని మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు నిర్వహిస్తూ, ఎంతో మందిని అరెస్టు చేసి జైలు పాలు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

### యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి

జిల్లాలో యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల జీవితం నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఎవరైనా అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు అని,జిల్లా పోలీసులు నిరంతరం నిఘా ఉంటుంది అని అన్నారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712670266 కి సమాచారం తెలపాలని కోరారు.

## ఊరిస్తున్న

# పంచాయతీ ఎన్నికలు....




**- పంచాయతీల్లో 19 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలన...**

**- రిజర్వేషన్లు తేలేదెప్పుడు....- ఎన్నికలు జరిగేదెప్పుడు....**

**- ఎన్నికలు ఆలస్యం అవుతున్న కొద్దీ కనీస అవసరాలకు నిధుల కొరత....**

కొల్హారం, సెప్టెంబర్ 11 (అక్షర కలం):-

**రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు రోజు రోజుకీ వెనక్కి పోతుంటే, స్థానిక సంస్థల నిర్వహణ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రిజర్వేషన్లు తేలేదెప్పుడు, స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగేదెప్పుడు అంటూ క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు గగ్గోలు పెడుతున్నారు. స్థానిక సంస్థలన్నీ ప్రత్యేకాధికారుల పాలనలోకి వచ్చి దాదాపు ఏడాదిన్నర అవుతోంది. 2024 ఫిబ్రవరి 1న తెలంగాణ వ్యాప్తంగా పంచాయతీల పాలకమండళ్ల పదవీకాలం ముగిసింది. అప్పటినుంచి ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి.**

ఇటీవల పంచాయతీ ఎన్నికలు, పరిషత్‌లకు ఎన్నికలు దశలు వారీగా చేపడతున్నట్లు ప్రభుత్వం వెల్లడించినా ఇంత వరకు ఎన్నికల నిర్వహణపై స్పష్టత లేదు. కోర్టు విధించిన గడువు కూడా ముగుస్తున్నా, ఇప్పట్లో ఎన్నికలు జరిగే దాఖలాలు కనిపించడం లేదు. దీంతో అసలే నిధుల సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు స్థానిక సంస్థలకు ఈ ఆలస్యం మరింత శాపంగా మారింది. పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులు జరుగక, కనీస నిర్వహణ పనులు చేపట్టలేక కాలం నెట్టుకువస్తున్నారు. పంచాయతీకార్యదర్శులు నిత్యం అవరమయ్యే ఖర్చుల కోసం సొంత నిధులు వెచ్చిస్తున్నారు. ఈ పరిస్థితితో పంచాయతీలకు ఎన్నికలు త్వరగా జరిగి కేంద్రం నుంచి ఆర్థిక సంఘం నిధుల్లో రాష్ట్రవాటాగా రావాల్సిన నిధులను రాబట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నికలు రోజు రోజుకీ ఆలస్యం కావడం వల్ల నిధులు ఇప్పట్లో విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు. పాలకవర్గాలు ఉంటే మాత్రమే వచ్చే ఆర్థిక సంఘం నిధులు ఎప్పుడో నిలిచిపోయాయి. కనీస అవసరాలు తీరకపోవడంతో పంచాయతీల్లో పాలన కుంటుపడింది. సొంత డబ్బు ఖర్చు చేయలేక, ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్‌లో వ్యాధులు ఎక్కువగా ప్రబలే పరిస్థితి ఉంది. ఇందుకుగాను పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలకమై, వాటికి



నిధుల అవసరం అవుతూ ఉంటుంది. గత ఏడాదిన్నర రోజుల నుంచి ఒక్కో కార్యదర్శి ఏడాది కాలంగా రూ. 4 నుంచి రూ.6 లక్షల వరకు సొంత నిధులు ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఇప్పటివరకు ఇందుకు సంబంధించిన నిధులు విడుదల కాలేదు. కేవలం మల్టిపుల్ వర్కర్ల వేతనాలు గ్రామ పంచాయతీల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. మిగతా నిర్వహణ ఖర్చులు మాత్రం మంజూరు కావడం లేదు. కొత్తగా ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలు కొలువుదీరితేనే 16వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యే అవకాశం ఉంది. పంచాయతీ పాలకవర్గాలు ఉంటే నిధులు రావడం ఆలస్యమైనా సర్పంచ్‌లు ముందుగా తమ సొంత నిధులు ఖర్చు చేసి తర్వాత ప్రభుత్వం మంజూరు చేయగానే వసూలు చేసుకునే పద్ధతి ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఇంకా ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే విషయంలో ఎవరికి స్పష్టత లేదు. దీంతో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయి, ఎప్పుడు నిధులు వస్తాయనే అంశంపై తెగ మదనపడుతున్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955